


నేటి దినపత్రిక
ఉత్తరాంధ్ర
సూర్య
శనివారం
14-12-2024
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం


# టేకు కలప అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తి పై కేసు నమోదు

## అనుమతులు లేకుండా కలప అక్రమ రవాణా జరిగితే చర్యలు తీసుకుంటాం: రేంజర్ లక్ష్మీ నర్స్



నర్సీపట్నం డిసెంబర్13 మేజర్‌న్యూస్

అనకాపల్లి జిల్లా మాకవరపాలెం మండలం గిడుతూరు గ్రామం సమీపంలో మాకవరపాలెం పోలీసు బృందం భారీ టేకు కలప అక్రమ రవాణాను గుర్తించి పట్టుకొని నర్సీపట్నం ఫారెస్ట్ అధికారులకు అప్పగించడం జరిగిందని రేంజర్ లక్ష్మీనర్స్ తెలిపారు. వివరాలు ప్రకారం ఎటువంటి పరిమిట్ లేకుండా కొండల అగ్రహారం నుండి ఇతర ప్రాంతానికి వెళుతున్న కలపను కలప యజమాని సుర్ల గౌరీ శంకర్రావు దిగా గుర్తించారు. ఈ కలప 5630 నంబరు గల మహీంద్రా బోలెరో వాహనం గల వ్యక్తి పైల వెంకట సత్యనారాయణ రవాణా చేస్తుండగా స్వాధీనం చేసుకొని దానిలో 27 టేకు కలప దుంగలు అక్రమంగా రవాణా అవుతున్నట్లు మాకవరపాలెం పోలీసులు నర్సీపట్నం రేంజ్‌కు చెందినదిగా అధికారుల గుర్తించి పట్టుబడిన ట్రక్‌ను మాకవరపాలెం పోలీస్ స్టేషన్ నుండి నర్సీపట్నం అటవీ కార్యాలయానికి పోలీసులు తరలించి కేసు నమోదు కు సిఫార్సు చేసినట్లు రేంజర్ లక్ష్మీ నర్స్ తెలిపారు. అనుమతులు లేకుండా రైతులు గాని ఇతర వ్యక్తులు గాని కలప అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రేంజర్ లక్ష్మీ నర్స్ తెలిపారు. పట్టుబడిన కలప వాహనాన్ని: కలప యజమానులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

ఈ కలప అన్నవరం శ్రీ దుర్గ భవాని సామిల్‌కు తరలిస్తు న్నట్లు తెలుస్తుంది. వాహనం గతంలోనూ అనేకసార్లు టేకు కలప స్మగ్లింగ్‌లో ఈ వాహనం పట్టుబడినట్లు రికార్డు ఉందని పలువురు తెలుపుతున్నారు. టేకు అక్రమ కలప రవాణాకు సహకరిస్తున్న సామిల్లులపై కూడా చర్యలు తీసుకోవాలని ఇతర సామిల్ యజమానులు కోరుతున్నారు.

# కాశీ విశ్వేశ్వర సన్నిధిలో నేడు గిరి ప్రదర్శన

## ఏర్పాటు పూర్తి చేసిన ఆలయ కమిటీ

పార్వతీపురం రూరల్, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్

మండలంలోని అడ్డాపు సేల గ్రామంలో స్వయంభుగా వెలిసినటువంటి కాశీ విశ్వేశ్వర ఆలయంలో శనివారం గిరి ప్రదక్షిణ నిర్వహించినట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఎందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు చెప్పారు ఈ గిరి ప్రదక్షిణ సాయంత్రం ఐదు గంటలకు మొదలై 9 గంటల వరకు జరగనుందని మార్గమధ్యంలో భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు మార్గమధ్యంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు విద్యుత్ సౌకర్యం సామూహిక హారతులు తోపాటు భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తామన్నారు సుమారు 5 కిలోమీటర్లు ఉన్నారా స్వామి వారి గిరి ప్రదక్షణ పొన్నునున్నట్లు పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వయంగా స్వయంభుగా వెళుతున్నటువంటి కాశీ విశ్వేశ్వర యొక్క కరుణకు పాత్రులు కాగలరని కోరారు.

# కిసాన్ మేళాలో గజపతినగరం కె.వి.రామారావుకు బెస్ట్ ఎక్స్టెన్షన్ వర్కర్ అవార్డు



రామారావును సత్కరిస్తున్న ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ తదితరులు

చోడవరం, డిసెంబర్13, మేజర్‌న్యూస్

మండలంలోని గజపతినగరం గ్రామానికి చెందిన కనిశెట్టి వెంకట రామారావు కు సి.వి .నరసింహారాజు మెమోరియల్ అవార్డు, బెస్ట్ ఎక్స్టెన్షన్ వర్కర్ అవార్డు వరించింది. గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో ఫీల్డ్ మెన్ గా పని చేస్తున్న రామారావుకు అనకాపల్లి వ్యవసాయ పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కిసాన్ మేళాలో అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, వ్యవసాయ పరిశోధన కేంద్రం అధికారుల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ప్రశంస పత్రం, మెమొంటో ఇచ్చి సాలువాతో సత్కరించారు. ఫ్యాక్టరీ పరిధిలో కొత్తరకం విత్తనంల అభివృద్ధి చేయడం, జంట సాలు పద్ధతి, దూరపు చాలుల పద్ధతిలో చెరకు సాగు, చెరకులో అంతర్ పంట, పవర్ వీడర్ల వినియోగం, చెరకు రైతులు, శాస్త్రవేత్తలతో సత్ సంబంధాలు కలిగి ఉండటం తదితర సేవలను గుర్తించి అవార్డును ప్రధానం చేశారు. అవార్డువరించడం పట్ల రామారావు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ అధికారులు, రైతులు రామారావును అభినందించారు.

# జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు జయప్రదం చేయండి

## కరెంటు ఆదా చేద్దాం ..భావితరాలకు భరోసా ఇద్దాం :ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ



నర్సీపట్నం, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 14 నుండి 20 వరకు జిల్లాలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నర్సీపట్నం ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి డి వి రామకృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాలలో భాగంగా జిల్లావ్యాప్తంగా వారం రోజులపాటు ఇంధన పొదుపు ర్యాలీ, స్వయం సహాయక బృందాలకు అవగాహన వర్క్ షాప్, విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు, కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం, ప్రభుత్వ కార్యాలయాలలో కరపత్రాల పంపిణీ, ముఖ్య కూడళ్ళలో బ్యానర్ల ప్రదర్శన, గ్రామాలలో కళాజాత ( బుర్రకథ ) ప్రదర్శనలు తదితర కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రతి కార్యక్రమంలోనూ ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, ఈ ఇంధన పొదుపు వారోత్సవాలలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# చెత్త నుండి సంపద సృష్టించుకోవాలి: ఎంపీడీవో

పార్వతీపురం రూరల్, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్



గ్రామాల నుంచి వస్తున్న చెత్త ను సంపద సృష్టించే వనరుగా చూడాలని ఎంపీడీవో రూపేష్ అన్నారు. ప్రజల భాగస్వామ్యంతో చెత్తను సంపద సృష్టించే సహజ వనరుగా మార్చుకోవాలని ఇందుకు సంబంధించి అధికారి యంత్రాంగం కృషి చేయాలని సూచించారు దీనిపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎల్ ఎస్ ఎఫ్ పథకం కింద ప్రభుత్వం మండలంలోని విఆర్ పేట గ్రామాన్ని గుర్తించిందని ఇది ఎంతో అదృష్టంగా భావించి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి వాటిని ఏ విధంగా ఉపయోగించుకొని ఆదాయాన్ని పంచాయతీలకు వచ్చే విధంగా కృషి చేయాలి అన్నారు. ఈ సమావేశంలో ఏవో రమణమూర్తి పాటు పంచాయతీ ఇంజనీరింగ్ అధికారి, జట్టు ఆశ్రమ నిర్వాహకులు పద్మజ తదితరులు ఉన్నారు.

# జీసీసీ సిబ్బంది విధి నిర్వహణలో ఆలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

## పార్వతీపురం డివిజనల్ మేనేజర్ మహేంద్ర కుమార్

గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్



గిరిజన సహకార మార్కెటింగ్ సొసైటీ సిబ్బంది విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని పార్వతీపురం డివిజనల్ మేనేజర్ యు.మహేంద్ర కుమార్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన స్థానిక జిసిసి కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. జిసిసి సేల్స్మెన్లు, డీలర్లు ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. అలాగే డిఆర్ డిపోలో డిఆర్స్ అమ్మకాలను పెంచాలని, నెల మొత్తం డిఆర్ డిపోలో తమకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు. అలాగే ఎంఎఫ్పి సీజన్ వస్తున్న నేపథ్యంలో ముందుగానే పిపిసి ఇన్చార్జిలు, బ్రాంచి మేనేజర్, అకౌంటెంట్ మరియు సిబ్బంది గిరిజన గ్రామాల్లో పర్యటించి గిరిజన ప్రజలకు అవగాహన సదస్సులను ఈనెల 18 నుండి నిర్వహించాలని అన్నారు. అలాగే గిరిజనుల వద్దకు వెళ్లి అటవీ ఉత్పత్తుల ధరలను తెలియజేయాలని అన్నారు. అంతేకాకుండా అటవీ ఉత్పత్తుల ధరలను తెలిపే కరపత్రాలను కూడా గ్రామాలలో పంచాలని తెలిపారు. ప్రస్తుతం ఉన్న పాత ఉత్పత్తుల నిలువలు సంస్థ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కల్పనకుమారి అమ్మకాలు జరుపుతున్నారని, దానివలన పాత ఉత్పత్తుల అమ్మకాలకు, కొత్త ఉత్పత్తుల కొనుగోలుకు తేడా అవుతుందని అన్నారు.ఈ ఏడాది అటవీ ఉత్పత్తుల కొనుగోలు మరియు వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు ఆశజనకంగా ఉంటాయని అన్నారు. ప్రతి ఉద్యోగి తమకు ఇచ్చిన టార్గెట్లను పూర్తి చేయాలని కోరారు. అలాగే వచ్చే ఏడాది గిరిజనుల నుండి 5000 క్వింటాళ్లు వరకు చింతపండును కొనుగోలు చేస్తామని తెలిపారు. అలాగా డిఆర్ డిపోలో గోడౌన్స్ మరమ్మతుల గురించి పలువురు సేల్స్మెన్లు కోరగా నూతన భవనాలకు ప్రతిపాదనలు పంపించామని అన్నారు. అంతేకాకుండా జిసిసి చైర్మన్ కె.శ్రావణ్ కుమార్ దృష్టికి కూడా తీసుకువెళ్లే త్వరితగతిన వాటిని పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం ఆయన పి.లేవిడి సమీపంలో ఉన్న పెట్రోల్ బంకును పరిశీలించి పలు సూచనలు చేశారు. పెట్రోలు బంకులో అమ్మకాలను పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. ఈయన వెంట బ్రాంచ్ మేనేజర్ కృష్ణ ప్రసాదరావు, అకౌంటెంట్ గణపతి, గోదాం ఇన్చార్జ్ సాంబశివరావు తదితరులు ఉన్నారు.

# రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలి



డుంబ్రిగుడ, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్

ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గసభ పంచాయతీ సిపిఎం సర్పంచ్ పి సునీత కోరారు. గసభ, లోగిలి రెవెన్యూ గ్రామంలో ఆర్ ఐ బిపిఎమ్ రాజు అధ్యక్షతన శుక్రవారం రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా భూ సమస్యలపై ప్రజలు అధికారులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కారం చేయాలని కోరారు. గతంలో ధరఖాస్తు చేసుకున్న పోడు పట్టాలకు నేటికీ మంజూరు చేయాలేదనీ చెప్పారు.తరతరాలుగా పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గిరిజనులకు పోడు పట్టాలు ఇవ్వకుండా ఫారెస్టు అధికారులు తిరస్కరించారని విమర్శించారు.ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క లబ్ధిదారులకు ఇప్పటికైనా పట్టాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో గసభ మాజీ సర్పంచ్ పాంగి సురేష్ , వైసీపీ నాయకులుబలరామ్,ఉప సర్పంచ్ మహదేవ్,టిడిపి నాయకులు సునీల్ , వార్డుమెంబర్స్ సత్యనారాయణ, వీఆర్వో రవి, సర్వేయర్లు సద్దు, లోవరాజు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# కురుపాం జాబ్ మేళాలో 15 మంది ఎంపిక

## జిల్లా నైపుణ్యాభృద్ధి అధికారి కె.సాయికృష్ణ చైతన్య



పార్వతీపురం, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్

కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాలో 15 మంది యువతీ యువకులు వివిధ ఉద్యోగాలకు ఎంపికైనట్లు జిల్లా నైపుణ్యాభృద్ధి అధికారి కె.సాయికృష్ణ చైతన్య తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా కురుపాం శాసనసభ నియోజకవర్గంకు సంబంధించి కురుపాంలో జాబ్ మేళాను నిర్వహించినట్లు చెప్పారు. ఈ మినీ జాబ్ మేళాలో వివిధ కంపెనీలు ప్రతినిధులు హాజరైనట్లు పేర్కొన్నారు.ఇందులో 33 మంది యువతీ యువకులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా, 15 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి ఎన్.మనోజ్ కుమార్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమాలపై ఉక్కుపాదం

## 318 కిలోలు పట్టుకున్న పోలీసులు.. పార్వతీపురం ఏ ఎస్ పి ఓ దిలీప్ కిరణ్

పాచిపెంట/సాలూరు, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్

గంజాయి అక్రమార్కులు పై ఉక్కు పాదం మోపి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తామని పార్వతీపురం మన్యం ఏ ఎస్ పి ఓ దిలీప్ కిరణ్ హెచ్చరికలు జరిచేశారు. శుక్రవారం ఆయన సాలూరు రూరల్ పోలీస్ స్టేషన్లో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాచిపెంట మండలంలో 318 కేజీలు గంజాయి పట్టుకున్నామని విలేకరులకు తెలియజేశారు. గంజాయి అక్రమ రవాణాకు పాచిపెంట పోలీసులు అడ్డుకట్ట వేశారని ఎస్ ఐ వెంకట సురేష్ కు అందిన సమాచారం మేరకు మండలం మాతుమూరు గ్రామం దగ్గరలో వేటగాని వలస జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా అరకు నుండి సాలూరు రోడ్డు గుండా ఒక తెల్లని కారు నంబర్ ప్లేట్లు లేకుండా రావడంతో ఆ కారును ఆపి తనిఖీ చేయగా ఆ కారులో ఇద్దరు వ్యక్తులు తొమ్మిది బ్యాగుల తో గంజాయి కలిగి ఉన్నారని తెలిపారు. ఆ ఇద్దరు వ్యక్తులను విచారించగా అందులో మొదటి వ్యక్తి మద్దాల వంశీ, ఎస్ కోట చెందిన వ్యక్తి అయి ఉండి అతను ఆ కారుని డ్రైవ్ చేస్తూ వచ్చినట్లు అతనితోపాటు రెండో వ్యక్తి సోదర సుబ్బారావు జండా గురు గ్రామానికి చెందిన వ్యక్తి వీరిద్దరికి శెట్టి ఉమామహేశ్వరరావు అలియాస్ హుస్సేన్ ఎస్.కోట అనే వ్యక్తి పాడేరు, పెదబయలు ఏరియాలో గంజాయిని బాలు అనే వ్యక్తి వద్ద నుండి గంజాయిని కొని కార్లో లోడ్ చేసుకొని అరకు సాలూరు రోడ్డు లోతేరు మీదగా వస్తున్నట్లు మాతమూరు జంక్షన్ వద్ద పట్టుబడినారని తెలిపారు. ఆ కారులో మొత్తం తొమ్మిది బ్యాగుల్లో సుమారు 318 కేజీలు గంజాయి కలిగి ఉంది. గంజాయిని ఉమామహేశ్వరరావు విజయనగరం హైవేలో రాజస్థాన్ కు చెందిన లారీల్లో లోడ్ చేసి వరంగల్ మీదుగా వెళుతున్నట్లు తెలిసింది. ఉమామహేశ్వరరావు పై గతంలో విశాఖపట్నం ఎస్ కోట ఏరియాల్లో కన్యా కేసులు ఉన్నాయి. గంజాయి, కారు, రెండు సెల్ఫోన్లను సీజ్ చేయడం జరిగింది. గంజాయి విలువ సుమారు 16 లక్షలు ఉంటుంది. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతుందని ఆయన పత్రిక ముఖంగా తెలియజేశారు. మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని జీవితాలు నాశనం కాకుండా చూడాలని మాదకద్రవ్యాలు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన కోరారు. పత్రికా సమావేశంలో సాలూరు రూరల్ సి ఐ రామకృష్ణ, సాలూరు పట్టణ సీఐ బి అప్పలనాయుడు, పాచిపెంట ఎస్ ఐ వెంకట సురేష్ రూరల్ ఎస్సై నరసింహామూర్తి తదితరులు హాజరయ్యారు.

# రైతులకు మద్దతుగా కార్పొరేటర్ మొల్లి అప్పారావు నిరసన కార్యక్రమం



సీతమ్మధార, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,16 వ వార్డు మొల్లి అప్పారావు ఆధ్వర్యంలో,నాయకులు కార్యకర్తలతో,రైతులకు అండగా జరుగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా, ఈరోజు జిల్లా పరిషత్ జంక్షన్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర జరిగింది ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు పల్లా దుర్గరావు, వార్డ్ అధ్యక్షులు చోళ్లంగి నాగేశ్వరావు, బొండాడ వెంకటరావు, సంధ్య, ప్రదీప్, బాల, రమణారెడ్డి, వెంకటరావు,మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విశాఖ నుంచి విజయవాడ దుర్గమ్మ గుడికి సాయి భవాని పాదయాత్ర


సీతమ్మధార, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్



తూర్పు నియోజకవర్గం 16 వ వార్డు ఇసుకతోట వాస్తవ్యుడు,జై భవాని శక్తిపీఠం సాయి భవాని,ఈరోజు దీక్ష ముగిం చుకొని అమ్మవారి" బంధం " కట్టుకొని విశాఖపట్నం నుండి విజయవాడ వరకు పాదయాత్ర చేసి "చండీయాగం" రోజున అమ్మవారిని దర్శించుకోవడం కోసం వెళ్ళడం జరుగుతుంది.

# సాధారణ ప్రసవాలు జరిపేందుకు అవసరమైన వైద్య పరికరాలు అందుబాటులో ఉంచాలి

పార్వతీపురం, సీతంపేట, డిసెంబర్13, మేజర్‌న్యూస్



కుసిమి, దోనుబాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను వైద్యారోగ్య శాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు శుక్రవారం తనిఖీ చేశారు.సిబ్బంది హాజరు నమోదు పరిశీలించి అందరూ పిహెచ్సీ విధుల్లో ఉన్నారా అని ఆరా తీశారు. పిహెచ్సీ లో వైద్య సేవలు అందుతున్న తీరును ఆ యా విభాగాలు వారీగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు.ల్యాబ్ లో వైద్య పరికరాల పనితీరు గమనించారు.రక్త,మూత్ర పరీక్షల నివేదికలు సకాలంలో తెలియజేస్తున్నారా అని పరీక్షించిన మరియు నివేదించిన తారీఖులను పరిశీలించారు.పరికరాల్లో సాంకేతిక లోపాలు తలెత్తకుండా సక్రమంగా ఉపయోగించి జాగ్రత్త పర్చాలన్నారు. సాధారణ ప్రసవాలు నిర్వహించడానికి అవసరమైన వైద్య పరికరాలు, ఇంజక్షన్లు,మౌలిక సదుపాయాల లభ్యత పరిశీలించారు.కాన్పులు రికార్డులు పరిశీలించి పిహెచ్సి ప్రసవాలు సంఖ్య మెరుగు పడాలని ఆదేశించారు.అందుకు కార్యాచరణ ఏ విధంగా చేపడతారు అని సుపర్వైజర్స్ ను ఆరా తీశారు.మందుల నిల్వలు,వినియోగం రికార్డులు సక్రమంగా నిర్వహిస్తు న్నారా,వాటి కాల పరిమితి తనిఖీ చేశారు.కుక్క కాటు,పాముకాటు మందుల లభ్యతను పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణ పరిశీలించారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ సక్రమంగా అమలు జరిగేలా చూడాలన్నారు. సాయంత్రం, రాత్రి వేళల్లో షిఫ్ట్ డ్యూటీ సిబ్బంది పిహెచ్ సీఅందుబాటులో ఉంటున్నారా అని పర్యవేక్షించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఆరోగ్య పర్యవేక్షకులు ప్రతీరోజూ క్షేత్ర స్థాయిలో సందర్శించి ఆరోగ్య కార్యక్రమాలు సక్రమంగా అమలు జరిగేలా చూడాలని,టూర్ డైరీ సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.

# సూర్య దినపత్రిక కాదానానికి స్పందించిన విద్యుత్ అధికారి ఎ. డి. పాట్నూరు జ్యోతి



సీతమ్మధార, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్

సీతమ్మధారలోనిర్వహించేఏ కరెంటు స్తంభం చూసిన విద్యుత్ అధికారులు మరియు కేబుల్ నెట్వర్క్ నిర్వహించే సిబ్బంది నిర్లక్ష్యం కొట్టవచ్చినట్టు కనబడుతుందని విద్యుత్ అధికారులు పట్టించుకోకపోవడం వలన కేబుల్ నెట్వర్క్ నిర్వహించేవారు ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు కేబుల్ వైర్లు రన్ చేయడం మిగిలిపోయిన కేబుల్ వైర్లను అదే కరెంటు స్తంభానికి కట్టలు కట్టలుగా వేలాడదీస్తున్నారు అన్ని నెట్వర్క్ కంపెనీలు కేబుల్ వైర్లను లూజుగా ఆ స్తంభానికి వదిలేస్తున్నారు దానివలన ఆ వైర్లు క్రిందకు వేలబడి ఉంటున్నాయి ఒక్కొక్కసారి కరెంటు అంతరాయం కలిగినప్పుడు లైన్ మాన్ ఆ కరెంటు స్తంభం ఎక్కాలంటే తల ప్రాణం తోకకు వస్తుందని వాపోతున్నారు నడిచి వెళ్లే వారికి వాహనం పై ప్రయాణం చేసే వారికి వైర్లు తగులుకొని గాయాల పాలు అవుతున్నారు ఇకనైనా ధినికి సంబంధించిన అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నారు అనే కథనము సూర్య దినపత్రికలో నవంబర్ 29న ప్రచురించడం జరిగింది ఈ సమస్యను సూర్య దినపత్రిక విద్యుత్ అధికారి ఏ.డి. పొట్నూరు జ్యోతి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి సిబ్బంది ని పంపించి వేలాడుతున్న కేబుల్ వైర్లను తొలగించడం జరిగింది.

## వైసిపి ఆందోళన.. ఇది దారుణం వీసం



నక్కపల్లి, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్

నీటి సంఘాల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు నీటి తీరువ పన్ను కట్టించకుండా రెవెన్యూ అధికారులు ఇబ్బందులు గురిచేస్తున్నారని ఆరోపణలతో రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ మేరకు రామకృష్ణ మాట్లాడుతూ పోటీ చేసే అభ్యర్థులు నీటి పన్ను కట్టే విషయంలో ఎందుకు ఇబ్బందులు గురిచేస్తున్నారు. అర్థం కావడం లేదని ఈ విధంగా చేయడం వలన అధికారులపై ఉన్న నమ్మకాన్ని పోగొట్టుకుంటారని అన్నారు. ఇదే పద్ధతి కొనసాగిస్తే రానున్న కాలంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. విఆర్వోలు ఈ విధంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని చెప్పారు. ప్రధానంగా సాగునీటి సంఘాలు ఎన్నికల్లో పోటీ చేసే వైఎస్ఆర్ అభ్యర్థులకు మాత్రమే ఈ విధంగా ఇబ్బందులు పెట్టడం భావ్యం కాదని ఇది ఏకపక్ష ద్వారనని రామకృష్ణ ఆరోపించారు. ఆందోళన అనంతరం తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తికి వినతిపత్రం అందజేశారు. స్పందించిన తహసిల్దార్ గుర్తిస్తాయిలో పరిశీలన చేసి విఆర్వోలు నీటి తీరువ పన్ను కట్టించుకోవడంతో ఆందోళన విరమించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జి ,అధ్యక్షులు పొడగట్ల పాపారావు ,ఎంపీటీసీ బచ్చుల రాజు, సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు, రైతులు రాఘువ తదితరులు ఉన్నారు.

## అర్హులైన రైతులకు పట్టాలు ఇవ్వండి ..

### అన్యాయం చేయవద్దు గ్రామస్తులు వినతి...



నక్కపల్లి, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్

మనలోని పెద్దదొడ్డిగళ్ళు సర్వేనెంబర్1లో ఉన్న 324 ఎకరాలు అర్హులైన పేదలకు పంచి పట్టాలు ఇవ్వాలని ఆ గ్రామ సర్పంచ్ గొర్ల విజయలక్ష్మి, భర్త నాగప్పలరాజు, ఎంపీటీసీ గొర్లదుర్గ, గోవిందు, ఎల్ఐసి గొర్ల గోవిందు, గుడారి లతోపాటు పలువురు గ్రామ పెద్దలు తాసిల్దార్ నరసింహులు వినతి పత్రం అందజేశారు. ప్రతిష్టాత్మంగా జరుగుతున్న రెవెన్యూ సదస్సులో భాగంగా శుక్రవారం పెద్దదొడ్డిగళ్ళు గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో రైతులు పాల్గొని సర్వే నెంబరు ఒకటి విషయంలో జరుగుతున్న ఇబ్బందులు పేదలకు జరుగుతున్న అన్యాయంపై ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం పోలవరం కాలువకు సంబంధించిన భూములు విషయమై తప్పులు తడకలు ఉన్నాయని, తక్షణమే వాటిని సరిచేసి ప్రభుత్వానికి ఇచ్చిన భూమి కాకుండా మిగతా భూమి మాకు ఎంత ఉందో రికార్డుల్లో చూపించాలని ఈ సదస్సులో డిమాండ్ చేశారు. ఈ మేరకు తాసిల్దార్ నరసింహులు మాట్లాడుతూ పూర్తిస్థాయిలో పరిశీలించి జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ రెవెన్యూ సదస్సులో పలు రెవిన్యూ పరమైన సమస్యలపై రైతులు వినతి పత్రాలు అందజేశారు. సర్వేర్ సత్తిబాబు, ఆర్ఐ కన్నబాబు వీఆర్వో తదితరులు ఉన్నారు.

# వైసీపీ పాలన రైతులకు స్వర్ణయుగం

# నేడు ఆదరణ కరువు

### రైతులకు అండగా రైతు భరోసా కేంద్రాలు.. - వైసీపీ జిల్లా అధ్యక్షులు బూడి..నిరశన గళంకు భారీగా కదిలిన వైసీపీ శ్రేణులు



అనకాపల్లి, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్

గత వైసీపీ పాలన రైతులకు స్వర్ణయుగమని, నేడు రైతులను పట్టించుకునే నాథుడే లేడని వైసీపీ జిల్లా అధ్యక్షులు బూడి ముత్యాల నాయుడు అన్నారు.అనకాపల్లిలో శుక్రవారం నిర్వహించిన నిరశన గళం కార్యక్రమానికి పెద్ద ఎత్తున జిల్లా నుంచి పార్టీ శ్రేణులు తరలివచ్చారు. మాజీ ఎంపీ బీవీ సత్యవతి, మాజీ ఎమ్మెల్యేలు కన్నబాబు రాజు, అన్నంరెడ్డి అదీప్ రాజ్, కరణం ధర్మశ్రీ, జిల్లా పార్టీ మాజీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు తదితరులు పట్టణంలోని వైఎస్ఆర్సీపీ పార్టీ కార్యాలయం నుంచి మోటార్ సైకిళ్ళుపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల కారణంగా వరి రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. రైతు కంట కన్నీరు కూటమి ప్రభుత్వంకు మంచిది కాదని, వైసీపీ హయాంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వారికి సరైన మద్దతు ధర చెల్లించి ఆదుకున్నామన్నారు. నేడు కూటమి ప్రభుత్వం మాత్రం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది తప్ప గిట్టుబాటు ధర చెల్లించలేదని, మొలకెత్తిన ధాన్యాలను తీసుకోవడం లేదని అన్నారు. వైసీపీ హయాంలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అండగా ఉన్నామని ఇపుడు ఆ పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో రైతులు పడుతున్న ఇబ్బందులు గమనించి అన్ని జిల్లాలలో నిరశన కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వం కళ్లు తెరిపించాలని జగన్ పిలుపు మేరకు కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు వ్యవసాయ పెట్టుబడులకు 13500 రూపాయలను వైసీపీ ప్రభుత్వం అందించిందని, తాము అధికారంలోకి వస్తే 20 వేల రూపాయలు ఇస్తామని మభ్యపెట్టి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు. ప్రభుత్వ సాయం అందక రైతులు మళ్ళీ వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించే పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతు సమస్యలను పరిష్కరించకుంటే క్షేత్రస్థాయి నుంచి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ జాహ్నవి కి వినతిపత్రం అందజేశారు.





## పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



ఆరిలోవ, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్

జీవీఎంసీ, 12వ వార్డు పెదగదిలి, సాలిపేట కొండవాలు ప్రాంతంలో రిటైనింగ్ వాల్ , అపోలో పక్కన ఉన్న ధోబి ఖాన ఆవరణ స్థలంలో సామాజిక భవనాన్ని నిర్మించుటకు సుమారు 50 లక్షల జీవీఎంసీ నిధులతో పనులకు శుక్రవారం విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని, ప్రతి వార్డు అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లాలని పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే తో పాటు 12వ వార్డు కార్పొరేటర్ అక్క రమణి రోహిణి రామన్, వార్డు ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు, వార్డు టిడిపి అధ్యక్షులు గాడి సత్యం, విశాఖ పార్లమెంట్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏడువాక సన్యాసిరావు , ఒమ్మి పోలరావు, విశాఖ జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్, టిడిపి నాయకులు దువ్వి తాతారావు, ఒమ్మిరాజు, గ్రామ అధ్యక్షులు కోలా బంగారయ్య, శ్రీ ఆంజనేయ రజక సంఘం అధ్యక్షులు లకవరపు అప్పారావు, సెక్రెటరీ రాజశేఖర్, జీవీఎంసీఏఈ పాల్గొన్నారు.

## రైతులకు అండగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ

ఆనందపురం, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాతల పడుతున్న ఇబ్బందులు అలాగే అధికార ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు ఒకటైన అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి 20వేల పెట్టుబడి సాయం అందిస్తామని చెప్పి నేటికీ అందించకపోవడంతో వెంటనే అందించాలని రైతుల తరఫున వైఎస్ఆర్సిపి నాయకులు సంఘీభావం తెలిపారు అందులో భాగంగా శుక్రవారం ఆనందపురం మండలం నుంచి సుమారు వందమంది బయలుదేరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి కోరాడ వెంకటరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, ఎంపీటీసీ రౌతు వెంకట్రావు, సర్పంచ్ లెంక రాంబాబు, రౌతు శ్రీను బ్రదర్స్ నాయకులు పాల్గొన్నారు.




## అకస్మాత్తుగా హైస్కూలను సందర్శించిన డీఈవో ప్రేమ్ కుమార్



ఆనందపురం, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్

ఆనందపురం మండలం ఆనందపురం ఉన్నత పాఠశాల ను డీఈవో ఎన్. ప్రేమ్ కుమార్ సందర్శించారు .ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల అభ్యసన సామర్థ్యలును పరిశీలించి ప్రభుత్వం జారీ చేసిన 100 రోజులు ప్రణాళిక ను అమలు చేసి శత శాతం ఫలితాలను సాదించాలి అని దిశా నిర్దేశం చేసి మరుగు దొడ్లు నిర్వహణ, పాఠశాల రికార్డు లు పరిశీలించి సక్రమంగా నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చారు. అదే విధంగా మండలం లో ప్రభుత్వపాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు అందరూ మంచి ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు దిశ నిర్దేశం చేయాలని ఎంఈఓ గంగరాజుకు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 కె . గంగ రాజు , హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ పట్నాయక్, సిఆర్పిఎఫ్ లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తపాలా శాఖ సేవలను ప్రజలు వినియోగించుకోవాలి

### -విజయనగరం తపాలా శాఖ ఎస్పీ కొల్లూరు

నెల్లిమర్ల, డిసెంబరు 13, మేజర్‌న్యూస్



తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రవేశ పెట్టిన పథకాలను, సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తపాలా శాఖ విజయనగరం ఎస్పీ కొల్లూరు శ్రీనివాస్ అన్నారు. నెల్లిమర్ల పట్టణంలో సబ్ పోస్ట్ ఆఫీస్ ను శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రికార్ధులను తనికీ చేసి అందిస్తున్న సేవలపై ఆయన ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వము తపాలా శాఖ ఆధ్వర్యంలో అనేక సేవలు ప్రవేశపెట్టి గ్రామీణ ప్రాంతాలకు అందజేస్తుందన్నారు. ఎస్పిఎంలు, సిబ్బంది ప్రజలకు వివరించి తపాలా శాఖ సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు తపాలా శాఖ అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని కోరారు. తపాలా శాఖ సేవలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్పీఎం జి ఎర్రయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రూఆప్ చార్జీలు రద్దు చేయాలి

విజయనగరం టౌన్, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్

విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు రద్దుచేయాలి. ఆదానితో విద్యుత్తు ఒప్పందాలు రద్దు చేయాలి. స్మార్ట్ మీటర్లు వెంటనే ఆపాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో కోటవద్ధ ఎన్టీఆర్ విగ్రహం వద్ద శుక్రవారం నిరసనకార్యక్రమం, గోడ పత్రిక విడుదల చేసారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు మాట్లాడుతూ టీడీపీ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం నేడు అధానికి అమ్ముడు పోయి విద్యుత్తు ట్రూ ఆప్ చార్జీలను 16800 కోట్లు భారాలు ప్రజలపై వేశారన్నారు, ఇవిచాలవాన్నట్లు అదానీ స్మార్ట్ మీటర్లు ఇంటింటికీ బిగిస్తున్నాడు సంక్షేమమూ, అభివఅద్ధి, సంపద సఅష్టి స్థానని అధికారంలోకి వచ్చి ఇప్పుడుట్రూ ఆప్ చార్జీల పేరుతో విద్యుత్ చార్జీల పెంపు చేయడంతో స్వర్గీయ ఎన్టీఆర్ గారి ఆత్మ శోభిస్తున్నదని తక్షణమే విద్యుత్తు చార్జీల భారాన్ని రద్దు చేయాలనీ రెడ్డి శంకరరావు డిమాండ్ చేశారు. విద్యుత్తు ట్రూ ఆప్ చార్జీల పెంపు ఉప సంహరించు కనే వరకు ఉద్యమిస్తాని ప్రజలంతా ఈ పోరాటంలో పాల్గనాలని పిలుపు నిచ్చారు . 17 -12-24 న విద్యుత్తు భవన్ వద్ద పెరిగిన విద్యుత్తు బిల్లులు దగ్ధం చేయాలని నగరంలో సీపీఎం శ్రేణులకు , ప్రజలకు పిలుపు నిచ్చారు. సర్దుబాటు చార్జీల విధానమే రద్దు కావాలి. ట్రూఅప్, సర్దుబాటు చార్జీల వసూళ్లు నిలిపివేయాలి. స్మార్ట్ మీటర్లు పెట్టరాదు. అని డిమాండ్ చేసారు. కూటమి అధికారంలోకి వచ్చాక సంక్షేమాన్ని గాలికి వదిలేసి, సంపద సఅష్టి లేదు కానీ విద్యుత్తు భారాలు 8,114 కోట్లు భారాలు వేశారు దీన్ని సీపీఎం తీవ్రంగా వ్యతి రేకిస్తున్నామని , ప్రభుత్వం తక్షణమే పెంచిన విద్యుత్ ట్రూ ఆప్ చార్జీల పెంపు ఉపసంహరించు కావాలని డిమాండ్ చేశారు. గతనెల 1200 రూపాయలు బిల్లు వస్తె నేడు 2950 రూపాయలు. వచ్చిందని, ఎస్సీ ,ఎస్టీ లకు ఇచ్చే ఉచిత కరెంటు ఇంకా ఉండదని కూటమి ప్రభుత్వం ఆలోచించి వెనక్కి తగ్గలని లేదంటే మరో విద్యుత్ ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ క్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పాలూరి రమణమ్మ, నగర కమిటీ సభ్యు బి. రమణ, వి. రామచంద్ర రావు, రంభ శ్రీను వాసరావు, ఎం. శాంత మూర్తి, రాకోటి ఆనంద్, వెంకటరావు, ఆటో యూనియన్ నాయకులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# పాపం పాలకులది, శిక్ష ప్రజలకా?

**అదానీ, పాలకుల అవినీతికి ప్రజల్ని శిక్షిస్తారా?**

**(జనం సొమ్ము అదానికి అర్పణం) కరెంటు సర్దుబాటు పేరుతో చార్జీలు భారాన్ని వ్యతిరేకించండి ! సిపిఎం**

అశ్వాపురం డిసెంబర్ 13 మేజర్ న్యూస్..పెరిగిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని అచ్చుతాపురం జంక్షన్ లో విద్యుత్ బిల్లులు దహనం చేయడం జరిగింది .ఈ సందర్భంగా అచ్యుతాపురం కన్వీనర్ ఆర్. రాము ,మండల కమిటీ సభ్యులు కే. సోమినాయుడు మాట్లాడుతూ కరెంటు చార్జీలు పెంచబోమని, తగ్గిస్తామని ఎన్నికల్లో టిడిపి కూటమి హామీ ఇచ్చింది. స్మార్ట్ మీటర్లు వద్దని, పెడితే పగలగొట్టండని కూటమి నేతలు ప్రతిపక్షంలో ఉండగా పిలుపునిచ్చారు. మీటర్లు వద్దని హైకోర్టులో కేసు వేశారు. విద్యుత్ ఒప్పందాలకు వ్యతిరేకంగా కేసు వేశారు. అధికారంలోకి రాగానే మాట తప్పి రూ.15,484 కోట్ల సర్దుబాటు చార్జీల భారం వేశారు. ఈనెల నుండి బిల్లులు పెంచారు. పాత మీటర్లు తొలగించి కొత్త స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు. ఇది మీటర్ కాదు. స్మార్ట్ బాంబు వంటిది. ఇందులో ప్రమాదం పొంచి ఉన్నదనీ ఈ మీటర్లు ముందు ప్రభుత్వ కార్యాలయాలలో పెట్టారు. ఇప్పుడు షాపులు, సంస్థలలో బిగిస్తున్నారు. లేదు లేదు అంటూనే వ్యవసాయ పంపుసెట్లకు బిగించారు. త్వరలో అన్ని ఇళ్లకు బిగిస్తారు. ఈ ప్రీ పెయిడ్ మీటర్ వలన ఫోన్ లో బ్యాలెన్స్ వేయించుకున్నట్లు, కరెంట్ కి బ్యాలెన్స్ వేయించుకోవాలి. డబ్బు అయిపోగానే కరెంటు ఆగిపోతుంది. మళ్ళీ రీఛార్జ్ చేయించుకోవాలి. మన వద్ద మూడు నెలల బిల్లు అడ్వాన్సుగా కనెక్షన్ తీసుకున్నప్పుడే వసూలు చేశారు. బిల్లు గడువు తర్వాత నెల రోజుల్లోపు పెనాల్టీతో కట్టుకునే అవకాశం ఉంది. ఇప్పుడు ముందే బ్యాలెన్స్ వేయించుకోవాలంటూ కొత్త మెలిక పెట్టారు. బ్యాలెన్స్ అయిపోతే కరెంట్ ఆగిపోతుంది. ఇక చీకటే దిక్కు ఈ



మీటర్ కు అయ్యే ఖర్చు 10 నుండి 15 వేల రూ... మన కరెంటు బిల్లుతో పాటు నెలకు 100 నుండి 150

రూపాయలు వాయిదాల పద్ధతిలో వసూలు చేస్తారు. కొద్ది కాలానికి మీటర్లు మళ్ళీ మార్చుకోవాలి. ఆ భారం జనమే భరించాలి. ఈ మీటర్లు ద్వారా గంట గంటకు రీడింగ్ లెక్కిస్తారు. సాయంత్రం 6 గంటల నుండి కరెంట్ ఎక్కువ వాడే సమయంలో పగలు కంటే రాత్రి రేటు ఎక్కువ చార్జీ వసూలు చేస్తారు. ప్రజలను పీల్చి పిప్పి చేయటానికే ఈ మీటర్ పెడుతున్నారు. మన వేలితో మన కళ్ళను పొడుచుకోవడం అంటే ఇదే. అదాని తదితర బడా కంపెనీలకు ఈ మీటర్ల కాంట్రాక్టులు కట్టబెట్టారు. ఇందులో వేలాది కోట్ల రూపాయల అవినీతి జరిగింది. భవిష్యత్తులో ప్రైవేటు టెలిఫోన్ సంస్థలు వలె ప్రైవేటు విద్యుత్ సంస్థలు వచ్చేస్తాయి. వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు పెట్టి ఉచిత విద్యుత్ ఎసరు పెడుతున్నారు. ఎస్సీ, ఎస్టీ, వృత్తిదారులకు ఇచ్చే రాయితీలు క్రమంగా తొలగిస్తారు. ఈ కుట్రకు సూత్రధారి కేంద్రంలోని బిజెపి, మోడీ ప్రభుత్వం. ఆదాని కార్పొరేట్ల మేలు కోసం దేశమంతా మీటర్లు బిగించాలని ఆదేశించారు. వేలకోట్ల రూపాయలు ఖర్చుపెట్టి, బాగానే పనిచేసే పాత మీటర్లు తొలగించి కొత్త మీటర్లు పెట్టడంలో పెట్టడం అంటే ప్రజలపై భారం మోపడం. ట్రూ ఆఫ్ ,సర్దుబాటు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ పేరు తో చార్జీలు వడ్డిస్తున్నారని అసలు కరెంటు చార్జీ కంటే వివిధ రూపాల్లో ఇతర చార్జీలు వేస్తున్నారు గత నెల కంటే ఈనెల 40 శాతం పైగా కరెంటు చార్జీలు పెరిగాయని తక్షణమే ఉపసంహరించుకోకపోతే పెద్ద ఎత్తున ప్రజల సమీకరించి ఉద్యమిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చొప్ప. రమణ, బి. గణేష్, డి. శంకర్ ,అప్పారావు ప్రజలు పాల్గొన్నారు.

## మోసయ్య పేటలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



అచ్చుతాపురం డిసెంబర్ 13 మేజర్ న్యూస్.. మండలంలో మోసయ్యపేట పంచాయతీలో మోసయ్యపేట గ్రామానికి సంబంధించిన తెలుగుదేశం పార్టీ గ్రామ యూత్ లీడర్ పుర్రె రాజు యాదవ్, దేవర కృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి శాఖ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు మరియు ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆదేశాల మేరకు మోసయ్యపేట పంచాయతీలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు నమోదు చేస్తున్నామని గ్రామ టిడిపి యువ నాయకులు పుర్రె రాజు యాదవ్ అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు యువకులు పాల్గొన్నారు.

## కొత్త ఉద్యోగాల సృష్టి కష్టం కాదు

**జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్ మర్ల విజయకుమార్**

విశాఖపట్నం, డిసెంబర్ 13 మేజర్ న్యూస్ : దేశంలో కొత్త ఉద్యోగాల కల్పన కష్టతరం కాదు అని ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ ఫోరమ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మర్ల విజయకుమార్ అన్నారు. ఆంధ్ర విశ్వ కళాపరిషత్, పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్, ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ ఫోరమ్ సంయుక్త నిర్వహణలో డిపార్ట్మెంట్ గ్యాలరి లో నిరుద్యోగం – పరిష్కారమార్గాలు అనే అంశం పై సెమినార్ జరిగింది. ఈ సమావేశనికి శాఖ అధ్యక్షులు ఆచార్య పెటేటి ప్రేమానందం అధ్యక్షత






వహించారు. ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ ఫోరమ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మర్ల విజయకుమార్ మాట్లాడుతూ భారత దేశంలో అనధికారిక లెక్కల ప్రకారం 40 కోట్ల మంది నిరుద్యోగులుగా ఉన్నారని తెలిపారు.

పాలకులు ఆలోచన సరళిని మార్చుకుని ముందుకు వస్తే నిరుద్యోగ సమస్యను చాలా వరకు తగ్గించవచ్చునని పేర్కొన్నారు.అదునాతన సాంకేతికత ఉన్న ఉద్యోగాలను పోగొట్టడం ఒకవైపు జరుగుతూ ఉంటే సక్రమంగా వినియోగించుకుంటే కోట్ల కొత్త ఉద్యోగాలను సృష్టించవచ్చునని తెలిపారు.ఆధునిక టెక్నాలజిని ఉపయోగించి గ్రామీణ ప్రాంతాల్లో కోట్ల మందికి ఉపాధి చూపవచ్చు అన్నారు. ప్రతీ గ్రామంలో కనీసం రెండు గిడ్డంగులను కట్టడం ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి దొరుకుతుందని చెప్పారు. ఆహర దాన్యాల ధరలు కూడా తగ్గుతాయి అన్నారు. పెద్ద పెద్ద కంపెనిల కోసం అర్రులు చాచకుండా స్వయం ఉపాధి మార్గాలను పెంపొందించే అవకాశాలను పరిశీలన చేయాలనీ కోరారు. సోలార్, జీపీఎస్, పన్నుల సేకరన, ట్రాఫిక్, నదుల అనుసంధానం, ఈ గవర్నన్స్ వంటి రంగాల్లో కోట్ల మందికికి ఉపాధి కల్పన సాధ్యం అవుతుంది అని చెప్పారు.ప్రభుత్వం ఈ దిశగా ఆలోచనలు సాగిస్తే సమస్య తీవ్రత తగ్గుతుందని పేర్కొన్నారు. అనంతరం వై విజయకుమార్ మార్క్సిస్ట్ అధ్యాయన కేంద్రం సభ్యులు డాక్టర్ సి ఎన్ క్షేత్రపాల్ రెడ్డి ప్రశగించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి యు నాగరాజు, యూనివర్సిటీ కార్యదర్శి అభిషేక్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

### సాగునీటి సంఘాల ఎన్నికలపై పోటీ చేయు అభ్యర్థులు నియమకంపై

# తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సమావేశం



అచ్చుతాపురం డిసెంబర్ 13 మేజర్ న్యూస్..ఎలమంచిలి నియోజకవర్గంలో ఎలమంచిలి పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సాగునీటి సంఘాల ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థుల నియామకంపై సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు , రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు నియోజవర్గ పరిశీలకులు బొండా జగన్నాథం రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పప్పల చలపతిరావు మాట్లాడుతూ సాగునీటి సంఘాల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు పోటీ చేయాలని, సాగునీటి సంఘాల అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర వహించాలని, తెలుగుదేశం పార్టీ హయాంలోనే సాగునీటి ప్రాజెక్టులకు నిధులు అందుతాయని, గత ప్రభుత్వం సాగునీటి సంఘాల ఎన్నికలను పక్కనపెట్టి, వ్యవసాయ రంగాన్ని విస్మరించిందని , చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం మొట్టమొదటగా సాగునీరు త్రాగునీరు పై దృష్టి పెట్టిందని, రైతులకు అండదండగా ఈ ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. ప్రగడ నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ సాగునీటి సంఘాల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు అందరూ కలిసిమెలిసిగా పనిచేయాలని, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసే విధంగా మన ప్రభుత్వం ముందు ఉందని, గత ప్రభుత్వంలో చేయని కార్యక్రమాలు ఈ ప్రభుత్వంలోన జరుగుతున్నాయని, ఇది చేతల ప్రభుత్వం అని, వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చడమే మన ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు ధ్యేయం అని, ఈ ఎన్నికలలో విజయడాంఖా మోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఐత్తం శెట్టి రాజు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి దాడి ముసలి నాయుడు, క్లస్టర్ ఇన్చార్జులు మొల్లేటి సత్యనారాయణ, ఆడారి ఆదిమూర్తి, బొద్దపు రమణ, పిల్ల అది బాబు, పందూరి శ్రీనివాసరావు, నానేపల్లి సుబ్బయ్య నాయుడు, మజ్జి రామకృష్ణ, పెయ్యల జేబీ రామకృష్ణ, పతివాడ చిన్నయ్య నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి జనసేనలో పలువురు జాయినింగ్

**జగన్ విధానాలతో వైకాపా ఖాళీ ఖాయం...ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్**



అచ్యుతాపురం. డిసెంబర్ 13 మేజర్ న్యూస్. అచ్చుతాపురం మండలం అచ్చుతాపురంలో..ఎస్ టి బి ఎల్ ఎమ్మెల్యే నివాసం వద్ద రాంపల్లి మండలం జనసేన పార్టీ.మండల పార్టీ అధ్యక్షులు నూకన్న దొర వడ్డీ కాసులు సన్యాసిరావు ఆధ్వర్యంలో..రజాల గ్రామానికి చెందిన వైకాపా సర్పంచ్ కొన్నాడా వరలక్ష్మి శ్రీనివాసరావు. ఉప సర్పంచ సత్తిబాబు మరియు వార్డ్ నెంబర్లుపాటు మరికొంతమంది నాయకులు జన సేనలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి స్వాగతం పలి కారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు దెబ్బతీసినా జగన్, వైకాపా నాయకుల మాటతీరు మారలేదన్నారు. వైకాపా ఖాళీకావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు తదురులు పాల్గొన్నారు..

## ప్రత్యక్ష రాజకీయాలు కి దూరంగా ఉంటాను

**- అవంతి**



భీమునిపట్నం, డిసెంబర్ 13,మేజర్ న్యూస్ : ప్రత్యక్ష రాజకీయాలు దూరంగా ఉండాలనే నిర్ణయం తో వైసిపి పార్టీ కి రాజీనామా చేసిన మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావుని గురువారం ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన పలువురు భీమిలి నియోజకవర్గం నాయకులు అనంతరం ఆయన తనని కలవడానికి వచ్చిన నాయకులతో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై మాట్లాడి వివరించడం జరిగింది. ఆయన వారితో మాట్లాడుతూ నేను ప్రాతినిధ్యం వహించిన ప్రతీచోటా ప్రజల మధ్య నిరంతరం తిరుగుతూ నేరుగా వారి సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కరించడం జరిగింది అని, మంత్రి గా శాసనసభ్యులు గా ఉన్నప్పుడు భీమిలి నియోజకవర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని,ఇదంతా నాయకులు కార్యకర్తలు ఆదరించి చూపిన అబిమానం వలనే అని,నాకు అండగా నిలబడిన వారందరికి రుణపడి ఉన్నారని ధన్యవాదాలు తెలిపారు.నేను ప్రత్యక్ష రాజకీయాలు కి దూరంగా ఉండాలనే ఆలోచనతో నే రాజీనామా చేసాను దీని వెనుక ఎలాంటి ఉద్దేశం గాని,వేరొక పార్టీ లోకి మారే ఆలోచన లేదని,నేను ఎప్పుడూ మీ వాడినే ప్రజల మనిషినే మీకంటూ ఎలాంటి కష్టం వచ్చినా మీకు అండగా ఉంటానని భరోసా కల్పిస్తూ మాట్లాడారు. నిరంతరం ప్రజల సంక్షేమం నియోజకవర్గం అభివృద్ధి కోసం పరితపించే నిబద్ధత కలిగిన మీ లాంటి నాయకుడు పార్టీ కి రాజీనామా చేయడం బాధకరం అని నాయకులు అన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

నెల్లిమర్ల, డిసెంబర్ 13, మేజర్ న్యూస్: గ్రామాల్లో చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించడానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేకాధికారి, హౌసింగ్ జిల్లా అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ బి సుదర్శనరావు చెప్పారు. మండలంలోని గుషిణి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి ప్రత్యేకాధికారి, తహసీల్దార్ వినతులు స్వీకరించారు. సదస్సు పట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి గ్రామంలో ముందుగా ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, రైతులు పాల్గొన్నారు.




### గ్రామాల్లో ఆరోగ్యకరమైన

# వాతావరణం సృష్టించాలి



నెల్లిమర్ల, డిసెంబరు 13, మేజర్ న్యూస్: గ్రామాలలో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించాలని ఎంపీడీవో రామకృష్ణరాజు పిలుపునిచ్చారు. నెల్లిమర్ల మండల పరిషత్ కార్యాలయంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనపై సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఆరోగ్య కార్యదర్శులు, మండలస్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన ఆహారపు అలవాట్లు ఉండాలని చెప్పారు. దూమపానం, మద్యపానం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంఇఓ ఈపు విజయ్ కుమార్, ఈఓపీఆర్డీ శంకర్ జగన్నాథం, ఎఓ సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.

## నేటినుంచి ఇంధన పొదుపు వారోత్సవాలు

**ఏ ఈ బడే శ్రీనువాసనాయుడు వెల్లడి**

**వారోత్సవాలు సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహణ**

గరుగుబిల్లి, డిసెంబర్ 13, మేజర్ న్యూస్: మండల విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శనివారం నుంచి ఈనెల 20వ తేదీ వరకు విద్యుత్తు పొదుపు వారోత్సవాలను నిర్వహిస్తు న్నామని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బడే శ్రీనివాసనాయుడు తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో శు క్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. విద్యుత్తు పొదుపు చేయడం వల్ల కలిగే ప్రయోజ నాలు, అదేవిధంగా విద్యుత్తు అధికంగా వినియోగిం చడం వల్ల కలిగే అనర్థాలను తెలియజే సేందుకు విద్యు త్తుపొదుపు వారోత్సవాలను నిర్వహిస్తున్నా మని ఈసందర్భంగా ఏఈ శ్రీనివాసనాయుడు పేర్కొ న్నారు. అదేవిధంగా ఎక్కువ రోజులు క్యాంపులు వెళ్ళినప్పుడు ఫ్రిడ్జ్ లను ఆఫ్ చేయాలని తెలిపారు.



ఎల్ఈడి బల్బులను వాడాలన్నారు. అన్ని విద్యుత్తు ఉపకరణాల స్విచ్ లను ఆపివేయాలని పేర్కొన్నారు. విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ జరిగిన తర్వాత ఒకటి తరువాత ఒకటి ఆన్ చేయాలన్నారు.గతతో పోల్చి చూస్తే ప్రస్తుతం విద్యుత్ విని యోగం పెరిగిందన్నారు.ఈమేరకు వినియోగదారులు విధిగా పొదుపు సూత్రాలను పాటించాలని కోరారు. ఈసమావేశంలో మండల విద్యుత్ శాఖ జే ఈ బొంతాడ శంకర్రావు వున్నారు.

# ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరించాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

**ఎంపీటీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్తిబాబు... భూసమస్యలపై వినతులు అందజేయాలి**

**మండల ఉపతహసిల్దార్ బూరాడ సుందరరావు... పాల్గొన్న సర్పంచ్ ప్రతినిధి కేతిరెడ్డి అచ్యుతరావు, తదితరులు**



గరుగుబిల్లి ,డిసెంబర్ 13, మేజర్ న్యూస్: రైతులు భూములకు సంబంధించిన సమస్యలు పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని నాగూరు ఎంపీటీసీ సభ్యులు ద్వారపు రెడ్డి సత్యనారాయణ కె (సత్తిబాబు) కోరారు. మండల పరిధిలోని నాగూరు గ్రామాల్లో శుక్రవారం మండల ఉపతహసిల్దార్ బూరాడ సుందరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిటిసి సభ్యులు సత్తిబాబు మాట్లాడారు. ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను పరిష్కరించాలన్నది రెవెన్యూ సదస్సులు యొక్క ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. భూసమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం మీభూమి మీ హక్కు పేరుతో గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహణకు శ్రీకారం చుట్టడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి కేతిరెడ్డి అచ్యుతరావు మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో రైతులు తమ భూములకు సంబంధించిన సమస్య లుపై వినతులు అందజేయాలని కోరారు. మండల ఉపతహసిల్దార్ బూరాడ సుంద్రావు రెవెన్యూ సదస్సుల్లో అందజేసిన వినతులు మరియు ఫిర్యాదులను ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో అక్కేన వెంకట నాయుడు, మండల రెవెన్యూ పరిశీలకులు ఎస్ శ్రీనువాసరావు, దేవాదాయ శాఖ నుంచి పెదారపు పోలిరాజు, తదితరులు పాల్గొన్నారు.

# నీటి సంఘాల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**ఇరిగేషన్ ఏ ఈ ఈ అంబటి ప్రవీణ్ సాగర్ వెల్లడి**

**ఎన్నికల సిబ్బందికి విధులపై సూచనలు, సలహాలు అందజేత**

**ఎన్నికల సిబ్బందికి సామాగ్రి పంపిణీ ఏఈఈ ప్రవీణ్ సాగర్**



గరుగుబిల్లి , డిసెంబర్ 13, మేజర్ న్యూస్: మండలం పరిధిలోని ఆయా గ్రామాలలో శనివారం జరగనున్న సాగునీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశామని మండల ఇరిగేషన్ శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంబటి ప్రవీణ్ సాగర్ వెల్లడించారు. ఈ మేరకు మండల పరిషత్తు అభి వృద్ధి కార్యాలయంలో శుక్రవారం ఎన్నికల విధులు నిర్వహించనున్న పి ఒ లు, ఏ పి ఓలకు తగు సూచ నలు, సలహాలను అందజేశారు. ఉండాలని మండల ఇరిగేషన్ శాఖ ఏ ఈ ఈ అంబటి ప్రవీణ్ సాగర్ అన్నారు. ఈ సంద ర్భంగా ఏ ఈ ఈ ప్రవీణ్ సాగర్ మాట్లాడుతూ పోలింగ్ రోజున ఎటు వంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా విధులు నిర్వహించేం దుకు ఇప్పటికే శిక్షణ కార్యక్రమ%శీ%ను నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎన్నికలకు సంబం ధించి అవసరమైన సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందన్నారు. మండలానికి సంబంధించి 13 సాగునీటి చెరువులతో పాటు, తోటపల్లి పాత రెగ్యులేటర్ పరిధి లోని కుడి, ఎడమ, కాలువలకు సంబంధించి నీటి సంఘాల ఎన్నికలు జరగనున్నాయన్నారు. ఈకార్యక్ర మంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి, మండలఇ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు, మండల ఇంజనీరింగ్ అధికారి గోపి గౌరీశంక ర్రావు, కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి గొట్టాపు సుగుణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న సుస్థిరభివృద్ధి లక్ష్యాలు, ప్రణాళికలపై శిక్షణకార్యక్రమాలు



సీతానగరం మేజర్ న్యూస్ డిసెంబర్ 13: గ్రామపంచాయతీలలో సుస్థిరభివృద్ధి సాధన కోసం, గ్రామ పంచాయతీలఅభివృద్ధికోసం గడచిన నాలుగురోజులుగా మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణా తరగతులను బ్యాచులవారీగా నిర్వహిస్తున్నారు. మండలస్థాయి అధికారులకు సర్పంచులకు , పంచాయతీ కార్యదర్శులకు,సచివాలయంలోని అన్ని శాఖల సిబ్బందికి ఎంపీడీవో కార్యాలయంలో ఎల్ ఎస్ డి జి శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పాండ్రంకి త్రివిక్రమరావు తెలిపారు. ఆరు రోజులపాటు జరుగుతున్న తరగతులను రిసార్ట్ పర్సన్లు బడే మనోహర్, శ్రీనివాసరావు, జయరాం, పూర్ణిమ, వెలుగు ఏపిఎం శ్రీరాములునాయుడు, పీహెచ్సీ సిహెచ్ఓ వెంకటరమణలు పలు అంశాలపైఅవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా తొమ్మిది అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. పేదరికం లేని మెరుగైన జీవనోపాదులు కలిగిన గ్రామం , ఆరోగ్యవంతమైన గ్రామం, బాల స్నేహపూర్వ గ్రామం, మెరుగైన త్రాగునీరు వసతులున్న గ్రామం, పచ్చదనం మరియు పరిశుభ్రత కలిగిన గ్రామం, స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాలు కలిగిన గ్రామం, సామాజిక న్యాయం సామాజిక భద్రత కలిగిన గ్రామం, సుపరిపాలనతో కూడిన గ్రామం, మహిళా స్నేహపూర్వక గ్రామం అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

# అన్నదాతలకు అండగా కదంతొక్కిన పార్వతీపురం వైసీపీశ్రేణులు

**జిల్లా వై సి పి నాయకులు ఆందోళన**






పార్వతీపురం, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ : అన్నదాతలకు అండగా పార్వతీపురం జిల్లా వై ఎస్ ఆర్ సి పి కార్యకర్తలు స్థానిక కలెక్టర్ కార్యాలయానికి కదం తొక్కారు. టి డి పి, బి జె పి, జనసేన కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల లో ఎ ఒక్కటి ఇంతవరకు అమలు కు నోచుకోలేదని రైతు లకు ఇస్తామన్నారైతు పెట్టు బడి సాయం పథకాన్ని 20 వేలు రూపాయలు వెంటనే అమలు చేయాలని వై సి పి నాయకులు పెద్దయత్తున రోడ్డెకారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా నేడు అన్నదాతకు అండగా నిలిచేందుకు అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ బాట పట్టిన వైసిపి ప్రజా ప్రతినిదులు, సీనియర్ నాయకులు, శ్రేణులుపార్వతీపురం మన్యం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిదులు ఆధ్వర్యంలో వందలాది మంది వైసిపి శ్రేణులు, రైతన్నల కలిసి అన్నదాతలకు న్యాయం కోరుతూ భారీ ర్యాలీగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి అధికారులు జేసీ కి వినతిపత్రం అందచేతరాష్ట్ర వైసీపీ అధ్యక్షులు వైయస్ జగన్ పిలుపునందుకొని నేడు పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో అన్నదాతలకు అండగా నిలుస్తూ జిల్లా పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు అధ్యక్షతన అరకు పార్లమెంట్ సభ్యులు గుమ్మా తనూజరాణి, ఎమ్మెల్సీ సభ్యులు పాలవలస విక్రాంత్, మాజీ ఉప ముఖ్య మంత్రులు పీడిక రాజన్న దొర, పాముల పుష్పశ్రీవాణి, మాజీ ఎమ్మెల్యేలు విశ్వాసరాయి కళావతి, అలజంగి జోగారావు, మాజీ టీట్కో మాజీ చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ ల సారధ్యంలో జిల్లా వ్యాప్తంగా గల వైసిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, క?

# మన్యంలో గిరిజనుల బ్రతుకులు మారేదెప్పుడు..?

**-ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందం,**

**-ఆందోళన చెందుతున్న సరిహద్దు గ్రామాల గిరిజనులు,**



పాచిపెంట, డిసెంబర్ 12, మేజర్ న్యూస్: వీరి జీవనం దుర్భరం. సరైన వైద్యం అందక, వైద్య సిబ్బంది కానీ అధికారులు గానీ పర్యటించక ఆంధ్రా-ఒడిస్సా రాష్ట్రాల మధ్య మోదుగ పంచాయతీ బంగారు గుడ్డి గిరిజన గ్రామ ప్రజలు నరకం అనుభవిస్తున్నారని గ్రామ పెద్దలు గెమ్మెల అప్పారావు తదితరులు ఆవేదన చెందుతున్నారు. మా బ్రతుకులు మారేదెప్పుడని వారంతా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. దుర్భరమైన జీవనం సాగిస్తున్నారు. మండల అధికారులు పర్యవేక్షణ లేక ఆయా గ్రామాల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందం లా తయారయ్యింది. నిత్యవసర సరుకులు కోసం మైళ్ళ దూరం నడ వలసి వస్తుందని రేషన్ డిపో ఏర్పాటు చేయాలని గెమ్మెల అప్పారావు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. వైద్యం కోసం మైదాన ప్రాంతం వెళ్ళాలి. వెళ్తే చేతిలో డబ్బులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ గిరిజన ప్రాంత ప్రజలంతా మైదాన ప్రాంతాలకు అందనంత దూరంలో ఉన్నారు. ప్రభుత్వాలు మారినా వారి బ్రతుకులు మారలేదు. నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత మంత్రి సంధ్యారాణి ని కలసి మా బాధలు చెప్పుకోవడానికి వెళ్తామని అనుకున్నప్పటికీ వెళ్లలేకపోయామని ఆవేదన చెందుతున్నారు. పాచిపెంట మండలం మోదుగ పంచాయతీలో గల బంగారు గుడ్డి, లోవ, బంద వలస, ఇప్పపాడు, మూల పాడు, దారిం పాడు, కాట్రాగుడ్డి గ్రామాలు ఆంధ్రా.. ఒడిస్సా రాష్ట్రాల సరిహద్దుల మధ్యలో వున్నాయి. ఈ గ్రామాల ప్రజలు కనీస సౌకర్యాలకు నోచుకోలేదు. రేషన్ సరుకులు కోసం బడ్నాయాక వలస రావాలి. నిత్యవసర సరుకులు కోసం 20 కిలోమీటర్లు దూరం లో వున్న పాచిపెంట రావాలి. గ్రామాల్లో వీధిలైట్లు లేక చీకట్లో విష సర్పాలు, విష జంతువుల మధ్య భయం గుప్పిట్లో జీవనం సాగిస్తున్నారు. సొంతంగా భూములు లేవు. ప్రభుత్వాలు కనీసం డి పట్టా భూములు కూడా మంజూరు చేయలేదు. బ్రతుకుతెరువు కోసం అడవికి వెళ్లి కట్టెలు కొట్టుకొని తెచ్చుకుంటున్నామని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. పోడు భూములు వ్యవసాయం చేసుకుంటే ఇటీవల సిక్స్ లైన్స్ రహదారి నిర్మాణం పనుల్లో ఆ భూములు కోల్పోయామని జీవనో పాధి లేక నరకం అనుభవిస్తున్నామని గ్రామ పెద్దలు గెమ్మల బాబురావు, అప్పారావు, మామిడి చిన్నారావు, మల్లయ్య, సీతయ్య, అప్పన్న ఆందోళన వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ఒకరి మీద ఒకరు ఆంధ్రా అభివృద్ధి చేస్తారని వాళ్ళు వదిలేసారు. వీళ్ళు చేస్తారు లే.. అంటూ ఆంధ్ర ప్రభుత్వం అభివృద్ధి చేయడం మానుకుందని ఆవేదన చెందుతున్నారు. గ్రామంలో కరెంటు లేక పంచాయతీ లైట్లు వెలగక విష సర్పాలు గ్రామంలోకి వచ్చి ప్రాణ భయం కల్పిస్తున్నాయని ఆందోళన చెందుతున్నారు. గతంలో మైదాన ప్రాంతాల నుంచి వచ్చిన కొంతమంది నాయకులు ఆ పార్టీ ఈ పార్టీ అని మాయ మాటలు చెప్పి మమ్మల్ని దోచుకుంటున్నారు తప్ప.. మా అభివృద్ధికి ఏ ఒక్కరూ పాటుపడడం లేదని అప్పారావు చెబుతున్నారు. బంగారు గుడ్డి గిరిజన గ్రామంలో 35 కుటుంబాలు ఉన్నాయని 120 మంది జనాభా ఉండగా ప్రభుత్వం చిన్న పిల్లలు చదువు కోసం స్కూల్ నిర్మాణం చేపట్టలేదని అంటున్నారు. ఒడిస్సా ప్రభుత్వం స్కూలు నిర్మాణం చేపట్టినప్పటికీ ఉపాధ్యాయులు లేక పిల్లలు బడికి వెళ్లక విద్యాభివృద్ధి కుంటుపడుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 35 కుటుంబాలకు గాను ఆంధ్ర ప్రభుత్వం 20 ఇల్లులు మంజూరు చేయగా ఒడిస్సా ప్రభుత్వం ఇల్లులు మంజూరు చేయలేదని చెబుతున్నారు. అలాగే వేగావతి నదిపై బుచ్చంపాడు.. బంగారు బుడ్డి గ్రామాల మధ్య వంతెన నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు. మా అభివృద్ధిని మోదుగ పంచాయతీ సర్పంచ్ పట్టించుకోవడంలేదని, కాలువల్లో పూడికలు తీయడం లేదని, లైట్లు వేయడం లేదని వారంతా ఆరోపిస్తున్నారు. మా సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించి మా బ్రతుకులు మారే విధంగా సత్వర చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. అలాగే కాట్రగుడ్డి గిరిజన గ్రామంలో తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నామని సూకురు అప్పన్న, చిన్నయ్య, పోతన్న, తామల రామన్న తెలిపారు.పంచాయతీ సర్పంచ్ పట్టించుకోరని తెలిపారు. వేగవతి నదిలో ఇన్ ఫిల్టర్ వాల్ నిర్మించడంతో వరదలు వస్తే ఆ వాల్ వాగులో కొట్టుకుపోతుందని, అలా జరిగితే త్రాగునీరుకి చాలా ఇబ్బందులు పడవలసి వస్తుందని ఆ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము సాగు చేస్తున్న భూములకు డీ పట్టాలు ఇవ్వాలని ఈ మధ్యకాలంలో జరగబోయే రెవెన్యూ సదస్సుల్లో రెవిన్యూ శాఖ మాకు తగు న్యాయం చేయాలని కోరుతున్నారు. మా బతుకులు రెండు రాష్ట్రాల మధ్య చితికి పోతున్నాయని ఆంధ్రప్రదేశ్ మంత్రి సంధ్యారాణి చొరవ తీసుకొని మా సమస్యలు పరిష్కరించాలని వారు కోరుతున్నారు.








# శరవేగంగా రామతీర్థం బోడికొండ చుట్టూ బిటి రహదారి నిర్మాణం



నెల్లిమర్ల, డిసెంబరు 13, మేజర్ న్యూస్: పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థం బోడికొండ చుట్టూ బిటి రహదారి నిర్మాణం శరవేగంగా సాగుతుంది. నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి చొరవతో ఈ రహదారి నిర్మాణానికి రూ.2 కోట్లు నిధులు మంజూరయ్యాయి. జనసేన మండల నాయకులు కరిమజ్జి గోవిందరావు పర్యవేక్షణలో రహదారి ఈ పనులు వేగవంతమవుతున్నాయి. ఈ రహదారి నిర్మాణం వైకుంత ఏకాదశికి పూర్తి చేయడానికి లక్ష్యంగా పెట్టుకుని పనులు సాగిస్తున్నారు. రహదారి నిర్మాణం పూర్తయితే గిరిప్రదక్షణ చేసే భక్తులకు సౌకర్యవంతంగా ఉంటుందని స్థానికులు చెబుతున్నారు.

## సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి :సీఐ స్వామి నాయుడు

అనకాపల్లి(కశింకోట),డిసెంబర్13, మెజర్ న్యూస్: సురక్షిత ప్రయాణానికి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కశింకోట సీఐ అల్లు స్వామి నాయుడు అన్నారు. కసింకోట గ్రామంలో శుక్రవారం సీఐ స్వామి నాయుడు ఆధ్వర్యంలో బైక్ పై హెల్మెట్ పెట్టుకొని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ స్వామి నాయుడు మాట్లాడుతూ చాలామంది ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించని కారణంగానే రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారని తెలిపారు. తలకు తీవ్రగాయాలపాలై గోల్డెన్ అవర్స్‌లో చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. హెల్మెట్ ధరించడంతో కలిగే ప్రయోజనాలను వాహనదారులకు వివరించారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేదంటే ఎంవీ నిబంధనల ప్రకారం అపరాధ రుసుం విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు మనోజ్, లక్ష్మణరావు, పోలీసు సిబ్బంది, స్థానికులు తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.




# నిడగల్లు ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి



సీతానగరం డిసెంబర్ 13 మేజర్ న్యూస్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిడగల్లు ని పార్వతిపురం మన్యం జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. తిరుపతి నాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న స్టడీ అవర్ ప్రత్యేకంగా చూశారు .చూసి పిల్లలు యొక్క సామర్థ్యాల్ని పరీక్షించారు. కొంతమంది విద్యార్థులకు వివిధ రకాలుగా ప్రశ్న వేసి జవాబులు రాబట్టారు. తదనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బందితో సమావేశమై పాఠశాల ప్రగతి సంబంధించి వివిధ రకాల విషయాల్ని తెలియజేశారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులు మరింత ప్రగతి సాధించడం కోసం కొన్ని సూచనలు సలహాలు అందించారు. విద్యార్థులందరికీ కొన్ని ముఖ్యమైన సూచనలు ఇస్తూ కష్టమైనా విషయాన్ని ఏ విధంగా చదవాలి సులభమైన విషయాలు ఏవిధంగా రాయాలి వంటి విషయాల గురించి విద్యార్థులకి తెలియజేశారు. అదేవిధంగా పాఠశాల సిబ్బంది అంతా లెసన్ ప్లాన్లు టీచింగ్ నోట్స్ లు మొదలైన వాటిని సిద్ధంగా ఉంచాలని చెప్పారు .పాఠశాల ప్రగతికి ఉపాధ్యాయులు అంతా సమిష్టి బాధ్యతగా తీసుకొని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. చదువులో వెనకబడిన విద్యార్థులకి ప్రత్యేక తరగతులను నిర్వహించి వాళ్ళకి ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మనోజ్ కుమార్ గారు వారి సూచనలు అన్నిటిని పాఠశాల సిబ్బందికి మరోసారి తెలియజేశారు..


## ప్రజలు పక్షాన పోరాడే ప్రభుత్వం వై ఎస్ ఆర్ సి పి పార్టీ యే!

పార్వతీపురం, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ : ప్రజలు పక్షాన పోరాడే ప్రభుత్వం వై సి పి ప్రభుత్వనికే చెందుతుందని పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. అన్నదాతలకు అండగాపెట్టు బడి సాయం అందించాలని ధర్నా కార్యక్రమం నేపథ్యంలో కలెక్టర్ కార్యాలయం వెలుపల ఈ కార్యక్రమం పై మీడియా సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ మీడియా సమావేశంలో జిల్లా పార్టీ ముఖ్య నేతలు, ఎంపీ, ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యేలు



మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతన్నలకు ఇస్తామన్న పెట్టుబడి సాయం 20 వేల రూపాయలు తక్షణం అందచేయాలని డిమాండ్ చేశారు. నాడు వైసిపి ప్రభుత్వంలో అన్నదాతలకు వైఎస్ జగన్ అండగా నిలవడం జరిగింది అని అందుకు వేల కోట్ల రూపాయలు ఇవ్వడంతో పాటు ఐదేళ్ల కాలం పాటు ఏడాదికి రూ. 13,500 ఆర్థిక సహాయం అందించడం జరిగింది అని తెలిపారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం రైతన్నలు అందరికీ రూ. 20,000 పెట్టు బడి సహాయం ఇస్తామని చెప్పి అందుకు కనీసం క్రితం బడ్జెట్ లో 10,500 కోట్ల రూపాయలు కేటాయించాలి కానీ ఈ ప్రభుత్వం అదిచేయలేదు అని కనీసం వచ్చే బడ్జెట్లో ఐనా కేటాయింపులు చేసి అన్నదాతలను ఆదుకోవాలని వైసిపి మీడియా ముఖంగా డిమాండ్ చేస్తుంది అని తెలిపారు. వైసిపి తరుపున ఈ పోరాటం ఆరంభం మాత్రమే అని మును ముందు ప్రజా పక్షాన నిలిచి పోరాడటం జరుగుతుంది అని అందులో భాగంగానే వచ్చే 27వ తేదీన అదనపు విద్యుత్ చార్జీలు వసూలుపై నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద యెత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగును అని, అలానే వచ్చే ఏడాది జనవరి 3వ తేదీన విద్యార్థులకు అండగా నిలుస్తూ వసతి దీవెన విద్యా దీవెన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం కూడా జరుగుతుంది అని ఈ సందర్భంగా తెలిపారు.

## ఏషియన్ పెయింట్స్ ఆధ్వర్యంలో పోషకాహార అవగాహన





అచ్చుతాపురం డిసెంబర్ 13 మేజర్ న్యూస్ మండలంలో టాటా ట్రస్ట్ విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ ఏసియన్ పెయిం ట్స్ ఆధ్వర్యంలో దుప్పుతురు భోగాపురం గ్రామాల్లో పోషకాహారం పై అవగాహన కల్పించడం జరిగింది ముఖ్యఅతిథిగా బ్లాక్ కోఆర్డినేటర్ సిహెచ్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు మరియు ఐదు సంవత్సరాలు పిల్లల పల్లెలను ఉద్దేశించిఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది సమతుల్యమైన ఆహారం తీసుకోవాలని అలాగే చిరుధాన్యాలతో కూడిన ఆహారం ఎంతో ఆరోగ్యానికి ఉపయోగపడుతుందని అలాగే కాంపిటేషన్ నిర్వహించడం జరిగింది దీనిలో భాగంగా గ్రామ సర్పంచులు హెల్త్ డిపార్ట్మెంట్ అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్లు పోసన సఖీలు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్




పార్వతీపురం, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో గిరిజన గురుకుల సంస్థలో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయులు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమం భాగంగా శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ ఎదుట ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులు తమ సమస్యలు పరిష్కారం చేయాలని నిరాహార దీక్ష చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘాలు మాట్లాడుతూ ఆ ఉపాధ్యాయులను ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోరుతున్నామన్నారు. ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కారం చేసే చివరి వరకు పోరాటం చేస్తామని మద్దతు తెలుపుతూ నాయకులు మాట్లాడారు గిరిజన విద్యార్థి సంఘం పల్ల సురేష్, ట్రైబల్ రైట్ ఫోరం ఇంటికుప్పల రామకృష్ణ, గిరిజన అభ్యుదయ సంఘం ఆరిక చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## రైతు కన్నీరు... రాష్ట్రానికి మంచిది కాదు: ఎంపీ తనుజారాణి

పార్వతీపురం రూరల్ డిసెంబర్ 13 (మేజర్ న్యూస్): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి వ్యవసాయ రంగాన్ని విస్మరించిందని రైతులకన్నీరు రాష్ట్రానికి మంచిది కాదని వైఎస్ఆర్సిపి ఎంపీ తనుజరాణి అన్నారు. పార్టీ అధిష్టానం పిలుపుమేరకు రైతులకు అండగా స్థానిక కలెక్టరేట్ ఎదుట శుక్రవారం ఆందోళన చేపట్టారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే జోగారావు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టర్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఎంపీ తనుజారాణి మాట్లాడుతూ కూటమిలో కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యంతో అయినప్పటికీ రాష్ట్రంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉండడం రైతన్నలకు సకాలంలో పంటలకు భరోసా కల్పించడం బాధాకరమన్నారు. రైతు పండించిన పంట వర్షాల మూలంగా తడిచి ముద్ద అవుతున్న కనీసం కొనుగోలు చేసే



నాధుడే రాష్ట్రంలో కరువయ్యారని ఆరోపించారు. నాడు జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్నదాతలు ఆనందంగా ఉండేవారిని, నేడు వ్యవసాయం చేసి దండగని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఎంపీ ఆరోపించారు. పార్టీపరంగా ఇప్పుడు కూడా రాష్ట్ర ప్రజలకు అండగానే ఉంటామని ఈ విషయాన్ని పార్లమెంట్లో ప్రస్తావిస్తానని ఎంపీ చెప్పారు.

## హైరిస్క్ గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### శిక్షణ కార్యక్రమంలో పిలుపునిచ్చిన డిఎంహెచ్ఓ.

పార్వతీపురం, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ : జిల్లాలోని హైరిస్క్ గర్భిణీ స్త్రీలపై ఏఎన్ఎంలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కె.విజయ పార్వతి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక ఎన్.జీ.ఓ హెూం లో హైరిస్క్ గర్భిణీ స్త్రీల నిర్వహణ, నియమలపై ఏఎన్ఎంలకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని శిక్షణను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల పట్ల శ్రద్ధ వహిస్తున్నప్పటికీ, హైరిస్క్ గర్భిణీ స్త్రీల పట్ల మరింత ప్రత్యేక శ్రద్ధ అవసరమని అన్నారు. ముఖ్యంగా హైరిస్క్ గర్భిణీ స్త్రీల గత ప్రమాద చరిత్ర, ఎనీమియా, బీపీ, షుగరు, ఫిట్స్, రక్తస్రావం మొదలగు వాటి గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలని అన్నారు. అటువంటి వారికి అవసరమైన చికిత్సను అందించి సుఖ ప్రసవాలు జరిగేలా చూడాలని తెలిపారు. అత్యవసర సమయాల్లో మాత్రమే గర్భిణీలను ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో శిక్షణ అధికారి డా. ఎ.కృష్ణమూర్తి, సమన్వయకర్త కె.ప్రశాంత్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. కె.పద్మావతి, డిపిహెచ్ ఎన్.ఒ. ఉషారాణి, డిపిఓ లీలారాణి, డెమో వి.సన్యాసిరావు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.



## నేడే సాగునీటి సంఘాల ఎన్నికలు



### జిల్లావ్యాప్తంగా 213 నీటి సంఘాలకు జరగనున్న ఎన్నికలు

### ప్రశాంతంగా, సజావుగా ఎన్నికలు నిర్వహించాలి.. జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

పార్వతీపురం, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ : జిల్లాలోని 213 సాగునీటి సంఘాలకు నేడు ఎన్నికలు జరగనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జలవనరుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 22 భారీ నీటిపారుదల, 25 మధ్య తరహా, 166 చిన్నతరహా నీటి వనరులు వెరసి 213 నీటి సంఘాలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కలెక్టర్ సంబంధిత అధికారులతో శుక్రవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి సర్వం సిద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేలా అవసరమైన అన్ని చర్యలను చేపట్టాలని తెలిపారు. డిసెంబర్ 14న ఉదయం (ప్రాదేశిక సభ్యులు) ఎన్నిక ఉంటుందన్నారు. మధ్యాహ్నం 3.00గం.ల నుంచి ఆయా సంఘాలకు అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు జరుగుతాయని పేర్కొన్నారు. ముందుగా అభ్యర్థుల ఏకగ్రీవాన్ని పరిశీలించి, ఏకగ్రీవం లేకుంటే అభ్యర్థుల వరుస క్రమం ప్రకారం వేదికపైకి అభ్యర్థిని పిలిచి చేతులు పైకి ఎత్తే విధానంలో ఎన్నిక జరిపించాలని అన్నారు. ఎవరికి ఎక్కువ మద్దతు లభిస్తే వారిని విజేతలుగా ప్రకటించాలని కలెక్టర్ తేల్చిచెప్పారు. పట్టాదారు పాస్ బుక్, ఓటరు కార్డు, ఆధార్ కార్డు లేదా ఇతర గుర్తింపు కార్డుతోనైనా రైతులకు ఓటు వేసే అవకాశం కల్పించాలని కలెక్టర్ వివరిం చారు. సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణ కొరకు ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు, సిబ్బందికి ఇప్పటికే శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగిందని అన్నారు. 17న డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు ఎన్నికలు జర గనున్నట్లు కలెక్టర్ వివరించారు.

### నేడు ప్రముఖ నఖచిత్రకారుడు పల్ల పరిశినాయుడు

## చిత్ర, నఖచిత్రాల గ్రంధావిష్కరణ కార్యక్రమం నిర్వహణ

### స్నేహికకళాసాహితి, కాపారపు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు

పార్వతీపురం, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ : పార్వతీపురం మన్యం జిల్లాలోనేకాక రాష్ట్ర, దేశ స్థాయిలో నఖచిత్ర కళాకారునిగా ప్రత్యేక స్థానాన్ని సాధించిన పల్ల పరిశినాయుడు మాస్టారుగారి చిత్ర, నఖచిత్రాల గ్రంధావిష్కరణ కార్యక్రమం శనివారం నాడు పార్వతీపురం మన్యంజిల్లా కేంద్రంలో భాస్కర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేయడం జరుగుతుందని స్నేహ కళాసాహితి,కాపారపు ఫౌండేషన్ వారు తెలిపారు. ఈకార్యక్రమానికి సభాధ్యక్షునిగా డాక్టర్ మంచిపల్లి శ్రీరాములు మాస్టారు వ్యవహరిస్తారని, ముఖ్యఅతిథిగా నేతేటి విశ్వనాథ చైతన్య మహారాజ్ (వ్యవస్థాపకులు **శ్రీరాజరాజేశ్వరిపీఠం (శ్రీపురం) పాల్గొంటారని తెలిపారు. చిత్ర సాహితి** శ్రీరాజరాజేశ్వరిపీఠం వారి ప్రచురణను నేతేటి రుద్రవర్ధన్ నాగేశ్వర శర్మ (పీఠాధిపతి శ్రీరాజరాజేశ్వరి దేవిపీఠం), నేతేటి గణేశ్వర శర్మ (పండితులు) లు ఆవిష్కరణ చేస్తారని తెలిపారు. స్నేహ కళాసాహితి ప్రచురించిన నఖచిత్రాయణం ను జి వి.స్వామినాయుడు (అధినేత గురజాడ విద్యాసంస్థలు, శ్రీకాకుళం), చుక్క భాస్కరరావు (అధినేత ,భాస్కర విద్యాసంస్థలు - పార్వతీపురం) ఆవిష్కరిస్తారని తెలిపారు. చినకుదమ గ్రామస్తులు ప్రచురించిన గోటి బొమ్మల కొలువును కాపారపు ఫౌండేషన్ చైర్మన్ కాపారపు శివున్నాయుడు, విశ్రాంత డిఎస్పి కేతిరెడ్డి భార్గవనాయుడులు ఆవిష్కరిస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో 64కళలు డాట్ కామ్ వ్యవస్థాపకులు కళాశాగర్ ముఖ్యవక్తగా పాల్గొంటారని తెలిపారు. ప్రముఖకవి, కథారచయిత, స్నేహ కళాసాహితీ వ్యవస్థాపకులు గంటేడ గౌరునాయుడు, రాజాం రచయితల వేదిక అధ్యక్షులు గార రంగనాథంలు ఆప్తవాక్యములు అందజేస్తారని తెలిపారు. చివరిగా చిత్తకారుడు, నఖచిత్రకారుడు పల్ల పరిశినాయుడు మాస్టారు (పిపినాయుడు) స్పందన ఉంటుందని అన్నారు.




**పల్లపరిశినాయుడు (పి పి నాయుడు) జీవన రేఖలు :** పల్ల పారమ్మ- జగన్నాథంనాయుడులకు 1949 జులై 1వ తేదీన పరిశినాయుడు పార్వతీపురం మన్యం జిల్లాలోని జియ్యమ్మవలస మండలం చినకుదమలో జన్మించారు. వ్యవసాయ కుటుంబంలో జన్మించిన పరిశినాయుడు మాస్టారు బిఎ, బిఈడీ, హిందీ భూషణ్, డ్రాయింగ్ గ్రేడ్ 1 చదివారు. ఉపాధ్యాయునిగా పనిచేసి పదవి విరమణ చేశారు ప్రవృత్తిగా చిత్ర నఖచిత్ర వ్యంగ్య చిత్రాలు గీయడం కవితలు గేయాలు వ్రాయడం పాటలు పాడడం చేస్తున్నారు. ఆయనకు ఢిల్లీ రాజీవ్ ఎక్సెన్సీ అవార్డు, తెలుగు అకాడమీ అవార్డు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు, తెలుగు యూనివర్సిటీ పురస్కారం, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, బిల్ క్లింటన్ జాన్ పోప్ ఫాల్-2 రాజీవ్ గాంధీ ప్రశంసాపత్రాలను పొందారు. మాస్టారు భార్య పార్వతమ్మతోపాటు, ఇద్దరు మగ పిల్లలు( పల్ల రోహిని కుమార్బిఉపాధ్యాయుడు,పల్ల ప్రవీణ్ కుమార్ బిపంచాయతీ కార్యదర్శి) కుమార్తె పల్ల విమల( గృహిణి) లున్నారు.

## రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

### టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు

గొలుగొండ మేజర్ న్యూస్. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు అన్నారు. శుక్రవారం పాత మల్లంపేట పంచాయతీ కేంద్రంలో సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి ఆనంద ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అడిగర్ల అప్పలనాయుడు మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలు అనేవి లేకుండా చేసేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ రెవెన్యూ సదస్సులను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. గత సర్వేల్లో భూమి కొలతలు తప్పుడుగా ఉన్న. పూర్వీకుల నుండి సంక్రమించిన భూమి పట్టాల్లో పేర్లు నమోదుకు వంటివి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న తాసిల్దార్ పి శ్రీనివాసరావు మాట్లాడుతూ అర్జిదారుల నుండి తీసుకున్న దరఖాస్తులన్నింటికీ రసీదులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు




యొక్క భూమి సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైతే భూమి వద్దకే వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి వాటిని పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘాల ఎన్నికలపై అధికారులకు శిక్షణ



### ఇరిగేషన్ శాఖ అధికారి రుత్తల రవి కిరణ్

గొలుగొండ డిసెంబర్ 13, మేజర్ న్యూస్ : నేడు మండలంలో వివిధ నీటి సంఘాలకు జరిగే ఎన్నికలకు సంబంధించి ఎన్నికల అధికారులకు ఇరిగేషన్ శాఖ అధికారి రుత్తల రవికిరణ్ శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నిబంధనలు ప్రకారంగా సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని ఆయన సూచించారు. వాటర్ లిస్ట్ లో ఉన్న ఓటర్ లు మాత్రమే ఓట్లు వేయాలన్నారు. మధ్యాహ్నా నుండి నీటి సంఘం చైర్మన్ ఉప చైర్మన్ లను ముందుగాఎన్నిక కాపాడిన డైరెక్టర్లు వారిని ఎన్నుకువారిని తెలిపారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ రోహిణి

ఆరిలోవ, డిసెంబర్ 13 (మేజర్ న్యూస్ ): జీవీఎంసీ, 12వ వార్డు పరిధిలో గల ఆరిలోవ పినాకిల్ గ్రౌండ్స్ లో విశాఖ ఏ సి మెకానిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథిగా




12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణీరామన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రోహిణి మాట్లాడుతూ మనలో ఒకరిగా ఉంటూ సంవత్సరం క్రితం ప్రమాదవశాత్తు మరణించిన బోండా సంతోష్ ను గుర్తు చేసుకున్నారు. నేడు మన మధ్యలో తాను లేకపోయినా తన అవయవ దానంతో పది మందికి జీవితాన్ని ప్రసాదించి వారి ప్రాణాలు కాపాడి గొప్ప మనసున్న మనిషిగా పేరుతెచ్చుకున్న సంతోష్ పేరు మీద ఈ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం చాల గొప్ప విషయం పేర్కొన్నారు. అనంతరం సంతోష్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు బోని శ్రీను , విశాఖ తూర్పు నియోజకవర్గ ఐ.టి ప్రెసిడెంట్ బోండా ఉమా మహేశ్వర రావు , యువత పాల్గొన్నారు.

## 24 మద్యం బాటిల్‌తో ఓ వ్యక్తి అరెస్టు

### ఎక్సైంజ్ ఎస్ఐ రహీం



గొలుగొండ మేజర్ న్యూస్. ముందస్తుగా అందిన సమాచారం మేరకు నాతవరం మండలం ఎంబి పట్నం గ్రామంలో కేతవరపు సూర్యనారాయణ కిరాణా షాపులో 24 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నామని గొలుగొండ ప్రొఫెషన్, ఎక్సైంజ్ ఎస్ఐ రహీం తెలిపారు. గురువారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలు తమకు అందిన సమాచారం మేరకు కిరాణా షాప్ పై దాడి చేసి మద్యం బాటలను స్వాధీనం చేసుకుందామన్నారు. అదే విధంగా కేతవరపు సత్యనారాయణ పై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని ఆయన తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహించినట్లయితే అలాంటి వ్యక్తులపై చట్ట రీత్యా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై రహిం తెలిపారు

## విద్యార్థిని మృతి పై ఆందోళన

మేజర్ న్యూస్ వి మాడుగుల : విద్యార్థిని మృతిపై ఆందోళన చేపట్టారు. అనకాపల్లి జిల్లా మాడుగుల మండలంలోని తాటిపర్తి లో గల గిరిజన సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో అల్లూరి సీతారామరాజు జిల్లా అయినాడ పంచాయతీ పరిధిలోగల చీమల పెల్లి గ్రామానికి చెందిన ముర్ల పెంటన్నదొర, సన్యాసమ్మ దంపతుల కుమార్తె సత్యవతి (13) 9వ తరగతి చదువుతోంది. , తనకు గురువారం ఉదయం మీ కుమార్తెకు జ్వరంగా ఉందని పాఠశాల యాజమాన్యం సమాచారం అందించడంతో తాను వసతి గృహానికి వచ్చానని విద్యార్థిని తండ్రి పెంటన్నదొర తెలిపారు. బాలికను మాడుగుల ఆసుపత్రికి తరలించి చికిత్స పరిస్థితి విషమించడంతో చోడవరం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది అని తల్లితండ్రులు రోదిస్తూ తెలిపారు. విద్యార్థిని అనారోగ్యానికి గురైన సకాలంలో స్పందించకపోవడంతో తమ కుమార్తె మృతి చెందిందని బాధితులు తమ గ్రామ సర్పంచ్ సహకారంతో



పాఠశాల వద్దకు చేరి ప్రధాన రహదారిపై మృతదేహాన్ని ఉంచి ఆందోళన చేపట్టారు. దీంతో పాడేరు వేల్లే వాహనాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ సంఘటనపై మాడుగుల తహసీల్దార్ రమాదేవి, పాడేరు డి టి డబ్ల్యూ ఓ వి నాగ శిరీష సంఘటనా స్థలానికి చేరి బాధితులకు న్యాయం చేస్తామని ఈ విషయమై జిల్లా కలెక్టర్ తో చర్చిస్తామని చెప్పి ఆందోళన విరమింప చేశారు. అనంతరం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. దీంతో ఆందోళనకారులు ఆందోళన విరమించారు.

## బూత్ కమిటీ అధ్యక్షుడు నూకరాజుకి ఘన సన్మానం

గాజువాక, మేజర్ న్యూస్: గాజువాక నియోజకవర్గం చినగంట్యాడ మండలం 72వ వార్డు పోలింగ్ బూత్ నెంబర్ 117 లో బూత్ అధ్యక్షులుగా సాలాపు నూకరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం నాడు పాతకర్నవానిపాలెం పార్టీ కార్యాలయంలో కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షులు సాలాపు నూకరాజుకి సాలువా, పూలమాల వేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నరసింహారావు మాట్లాడుతూ జాతీయ రాష్ట్ర పార్టీ నాయకుల పిలుపు మేరకు నియోజకవర్గంలో గల 309 పోలింగ్ బూత్ లలో ప్రతి బూత్ కి 12 మందితో కమిటీ వేసి ప్రతి బూత్ అధ్యక్షులను ఆయా బూత్ పరిధిలో ఊరేగించి ఘణంగా సత్కరించడం జరుగుతుందన్నారు.బూత్ స్థాయి నుంచి నాయకులను గుర్తించే ఏకైక జాతీయ పార్టీ బిజేపి మాత్రమే అన్నారు. కష్టపడే వారికి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. డిశంబరు 15 వ తేదీలోగా బూత్ కమిటీలను పూర్తి చేయాలన్నారు. 16 వ తేదీ నుంచి మండల కమిటీలను ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. మండల అధ్యక్షులను



కూడా ఆయా మండలాల పరిధిలో ఊరేగించి ఘణంగా సత్కరిస్తామని కేఎన్ఆర్ అన్నారు. కార్యక్రమంలో కోకన్వీనర్ సోంబాబు సీనియర్ నాయకులు శశిధర్ పిల్లై,మండల అధ్యక్షులు గూటూరు శంకరరావు ,తాతారావు ,ముసలయ్య ,పేర్ల సత్యారావు ,బొత్స దిలీప్ ,రంగనాయకులు ,మనోహర్ ,జగదీష్ ,రంజిత్ ,సంజీవరావు , ఈశ్వరరావు , కృష్ణారెడ్డి , సురేష్ తదితరులు పాల్గొన్నారు.



హనుమంతవాక భక్తతుకారం రామాలయంలో హనుమంత్ వ్రతం సందర్భంగా పూజలు చేస్తున్న భక్తులు



## సిపిఎం జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

### - జోన్ కార్యదర్శి కృష్ణా రావు

ఆరిలోవ, డిసెంబర్ 13 (మేజర్ న్యూస్ ): సిపిఎం 24 వ విశాఖ జిల్లా మహాసభలు ఈ నెల 28, 29 తేదీల్లో పెందుర్తి లో జరగనున్నాయని, ఈ మహాసభ సందర్భంగా 28 న పెందుర్తి లో జరిగే భారీ ప్రదర్శన, సభ లో ప్రజలు, కార్మికులు, పార్టీ శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం మద్దిలపాలెం జోన్ కార్యదర్శి వి కృష్ణా రావు కోరారు. మద్దిలపాలెం (ఆరిలోవ,, మధురవాడ, మద్దిలపాలెం ) జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఆరిలోవ ప్రాంతీయ ఆఫీస్ లో జిల్లా మహాసభ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. కృష్ణా రావు మాట్లాడుతూ విశాఖ జిల్లాలో కార్మికులు, ప్రజా సమస్యలపై నిఖరంగా పోరాడుతుందన్నారు. ఆరిలోవ ప్రాంతంలో ముడసరాలోవ భూముల కుంభకోణాన్ని నిరసిస్తూ నగరవ్యాప్తంగా ఆందోళన, పోరాటం చేపట్టింది. ప్రజలపై ప్రభుత్వాలు వేసిన చెత్త పన్ను, ఆస్తిపన్ను, విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రజలను కదిలించి పోరాడి అనేక విజయాలు సాధించిందన్నారు. విశాఖ ఉక్కు, ప్రభుత్వరంగ పరిశ్రమలను కాపాడటం కోసం ఉద్యమించిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం వచ్చి 6 నెలలు తిరగకముందే కరెంట్ చార్జీలు భారం 17 వేల కోట్లు వేసిందన్నారు.

## తాటితూర్ జడ్పీ.యు. పి. పిల్లలకు అనారోగ్య సమస్యలపై అవగాహన

భీమునిపట్నం, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాటితూరు లో విద్యార్థులను తాటితూరు లోని హెల్త్ సెంటర్, హెల్త్ అసిస్టెంట్ అమిత్ ప్రధాన్ మరియు వారి సహాయక బృందం, ఆశ వర్కర్లు




కలిసి పిల్లల యొక్క విద్యార్థుల హిమోగ్లోబిన్ స్థాయి, బిఎంఐ, శరీరకవు పరిమాణము, ఎత్తు ,బరువు, తల, చాతి, చేతి చుట్టుకొలతలను కొలవడం, దంత పరీక్షలు, కంటి పరీక్షలను చేయడం, అనారోగ్య సమస్యలు అదేవిధంగా అసాధారణ వైకల్యాలు మిగిలిన అనారోగ్య సమస్యల గురించి పిల్లలకి అవగాహన కలిగించడం జరిగినదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శ్రీనివాసరావు తెలిపారు. అదే విధంగా పిల్లల్ని ఎప్పుడు అనారోగ్య సమస్యలు వచ్చిన వెంటనే తాటితూరులోని హెల్త్ సెంటర్ కు తెలియజేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది విద్యార్థులను పరీక్షించినట్లు టి.ఎస్.వి. ప్రసాదరావు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం అందజేసిన హెల్త్ కార్డుల్లో వారి ఆరోగ్యం యొక్క సమాచారాన్ని పొందుపరిచినట్లు ఆయన తెలిపారు.

## రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

### - వైసీపీ వి ఆకలి ఉద్యమాలు....

చీపురుపల్లి డిసెంబర్ 13 మేజర్ న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుందని, వైసీపీ నాయకులు మాత్రం ఆకలి ఉద్యమాలు చేస్తున్నారని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు ఎద్దేవా చేశారు. రాజకీయ నిరుద్యోగంతో వైసీపీ నాయకులు రైతు సమస్యల పేరుతో ఉద్యమాలు చేస్తున్నారని విమర్శించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రైతు సమస్యలపై పోరాటం చేస్తున్న వైసీపీ నాయకులు గతంలో రైతుల కష్టాలను పట్టించుకున్నారా అని ప్రశ్నించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, పండించిన పంటకు కనీసం గిట్టు బాటు ధర ఇవ్వకపోగా తరుగుదల పేరుతో రైతులను దోచుకున్నారని ఆరోపించారు. ప్రతి బస్తాకు ఐదు నుండి పది కేజీలు తరుగుదలతో రైతుల శ్రమను దోచుకున్న వైసీపీ నాయకులు ఇప్పుడు రైతు పక్షాన పోరాటం చేయడం హాస్యస్పదంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోటపల్లి రిజర్వాయర్ కు శంకుస్థాపన చేయడంతో చీపురుపల్లి నియోజకవర్గంలో సుమారు 52 వేల ఎకరాలకు సాగునీరు అందడంతో రైతులు పంటలు పండించుకుంటున్నారన్నారు. వైసిపి పాలనలో ఒక్క ఎకరాకైనా సాగునీరు అందించారా అని ఆయన ప్రశ్నించారు. ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం నిధులు కేటాయించడానికి అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్లక్ష్యం చేయడంతో రైతులంతా వాతావరణం పై ఆధారపడి పంటలు పండించుకునే దుస్థితి ఉండేదన్నారు. ప్రస్తుతం రైతులు పండించిన పంటకు సకాలంలో ప్రభుత్వం డబ్బులు చెల్లించడం జరుగుతుందన్నారు.



తమ ఉనికిని చాటుకోవడానికి వైసీపీ నాయకులు ధర్నాలు, నిరసనలు చేస్తున్నారని విమర్శించారు. వైసీపీ కి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు జగన్మోహన్ రెడ్డి పరిపాలన తీరుని దుయ్యబడుతున్న విషయాన్ని గమనించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తోటపల్లి కి సంబంధించిన కాలువలను శుభ్రపరుచుటకు ప్రభుత్వం నిధులు కేటాయించిందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విజనగిరి శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షులు రౌతు కాము నాయుడు, సారేపాక సురేష్, మాజీ ఎంపీపీ పైల బలరాం, గవిడి నాగరాజు, చీపురుపల్లి, గరివిడి మెరకముడిదాం మండలాల నాయకులు పాల్గొన్నారు.

## సంఘాలు ఆదర్శంగా వుంటే మండలం ఆదర్శ మవుతుంది

చీపురుపల్లి డిసెంబర్ 13 మేజర్ న్యూస్: ప్రతి గ్రామ ఐక్య సంఘం ఆదర్శవంతంగా ఉంటే మండలం ఆదర్శ మవుతుందని మండల సమైక్య అధికారులు సూచించారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో మూడు రోజులు విజన్ బిల్డింగ్ పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఈ మూడు రోజుల శిక్షణ కు నెల్లిమర్ల ఎఫ్ పి ఓ ఏపీఎం ఎల్ పద్మ, గుర్ల ఎఫ్ బి ఓ ఏపిఎం కెల్ల ఉమా మహేష్ శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణకు ప్రతి గ్రామ సంఘం నుండి ఇద్దరు మహిళా సంఘ సభ్యులు హాజరయ్యారు. అదేవిధంగా మండలంలో గల 35 గ్రామ సంఘాల నుండి 70 మంది సభ్యులకి ఈ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ ద్వారా రాబోయే 5 కాలంలో గ్రామ సంఘాలను, గ్రామాలను ఆదర్శ వంతంగా తయారు చేసుకోవడం పై శిక్షణ ఇచ్చారు. మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే లా ప్రణాళికలు తయారు చేయడం పైన శిక్షణ ఇచ్చామని వారు వివరించారు. ఇక్కడ శిక్షణ తీసుకున్న అనంతరం గ్రామసంఘాలు లో గల సభ్యులకు వారి వారి గ్రామాలలో శిక్షణ ఇవ్వవలసి ఉంటుందని సూచించారు. శిక్షణలో ఏసీ బి బంగారమ్మ, ఏ పి ఎం ఎన్ అప్పలనాయుడు, సీసీ లు హాజరు అయ్యారు.




## భీమిలి బీచ్ రోడ్ లో వరణ్ మోటార్స్ కట్టడాలు

### డబ్బులు వున్న వాడికి ఒక రూల్, లేనివాడికి వేరొక రూలా?

భీమునిపట్నం , డిసెంబర్ 13, మేజర్ న్యూస్ : భీమిలి బీచ్ రోడ్డు లో వరుణ మోటార్స్ కొత్త గా నిర్మించిన నిర్మాణం గురించి స్థానికులు డబ్బులు ఉన్న వాడికి ఒకరూల్, లేనివాడికి ఒక రూల్ లా? అని అనుకొంటున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు నోరు కోరుకుంటున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.




## రెవిన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి




చీపురుపల్లి డిసెంబర్ 13 మేజర్ న్యూస్: గ్రామాల వారిగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ ఎన్ రాజారావు కోరారు. మండలంలోని పత్తికాయవలస, పాలవలస లో రెవెన్యూ సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. మీ భూమి మీ హక్కు నినాదంతో ప్రజల భూములకు రక్షణ కల్పించే విధంగా ల్యాండ్ గ్రాఫింగ్ యాక్ట్ 2024ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. దీనిలో భాగంగానే గ్రామ సదస్సులు నిర్వహించి గ్రామాల వారిగా భూ సమస్యల పై రైతుల నుండి ఫిర్యాదులను స్వీకరిస్తున్నామన్నారు. భూ సమస్య పై బాధిత రైతులు ప్రభుత్వం చుట్టూ తిరగకుండా ప్రభుత్వమే ప్రజల వద్దకు వచ్చి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారం చేస్తామన్నారు. భూమి కొలతల్లో తేడాలు, సర్వే నెంబర్లలో మార్పులు, వారసత్వం పేర్లు నమోదు సరిహద్దు సమస్యలు తేడాలు ఏమైనా ఉంటే ఈ గ్రామ సభల్లో రైతులు ఫిర్యాదులు చేయాలని ఆయన కోరారు. సదస్సులో రైతులు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్



**ఆమదాలవలస రూరల్, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్**

రైతులకు మద్దతు ధర అందించేందుకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అన్నారు. ఆమదాలవలస మండలంలో శ్రీనివాసా చార్యుల పేట రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు సేకరణకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో కొనుగోలు చేపట్టి, మద్దతు ధర దక్కేలా చూడాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు నుంచి మిల్లర్లకు వెళ్లే ట్రక్కు షీట్లు వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు. తేమ శాతం పేరుతో మిల్లర్లు ఇబ్బందులకు గురి చేస్తే రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు పై గ్రామాల్లో రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ పరిశీలనలో సచివాల సిబ్బంది ఉన్నారు.

# స్వదేశానికి చేరుకోనున్న సిక్కోలు మత్స్యకారులు

## - 6 నెలల క్రితం జిల్లా నుంచి చెన్నైకి వలస వెళ్లిన ఇద్దరు గంగపుత్రులు- వేటకు వెళ్లి, అనుకోకుండా శ్రీలంక సముద్ర జలాల్లోకి చేరుకోవడంతో అరెస్ట్ చేసిన కోస్టుగార్డు పోలీసులు- విదేశాంగ శాఖతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సంప్రదింపుల అనంతరం విడుదలకు అంగీకరించిన శ్రీలంక ప్రభుత్వం

**శ్రీకాకుళం, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్**

అనుకోకుండా శ్రీలంక సముద్ర జలాల్లోకి ప్రవేశించి, గత 6. నెలలుగా అక్కడి జైల్లో మొగ్గుతున్న జిల్లాకు చెందిన మత్స్యకారులు తిరిగి స్వదేశానికి చేరుకున్నారు. ఈ మేరకు శ్రీలంక లోని భారత ఎంబసీ కార్యాలయం నుంచి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి, ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు కార్యాలయానికి శుక్రవారం సమాచారం అందించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాకుళం రూరల్ మండలం పెద గనగళ్లవానిపేటకు చెందిన మత్స్యకార యువకులు దాసరి వెంకయ్య(35), గనగళ్ల కొర్లయ్య (33) ఉపాధి నిమిత్తం జూన్ 7న చెన్నై కి వలస వెళ్లారు. అక్కడి నుంచి జూన్ 25న మొత్తం 8మంది కలిసి, బోటులో సముద్రంలోకి వేటకు వెళ్లారు. అయితే సరిహద్దులు తెలియక శ్రీలంక సముద్ర జలాల్లోకి ప్రవేశించడం, ప్రమాదవశాత్తు మరో బోటును ఢీ కొట్టడంతో అక్కడి కోస్టుగార్డు పోలీసులు అరెస్టు చేశారు. దీనిపై 15 రోజుల తరువాత కర్ణాటకకు చెందిన మత్స్యకార సంఘానికి విషయం తెలియగా.. వారు బాధిత కుటుంబాలకు సమాచారం అందించారు. దీంతో స్థానిక నాయకులు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తదితరులు కేంద్ర



మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు దృష్టికి సమస్యను తీసుకు వెళ్లారు.

**విదేశాంగ శాఖతో రామ్మోహన్‌నాయుడు సంప్రదింపులు**

జిల్లాకు చెందిన ఇద్దరు మత్స్యకారులు అనుకోకుండా శ్రీలంక కోస్టుగార్డు కు చిక్కు కోవడంతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్ వెంటనే స్పందించారు. బాధిత కుటుంబాలకు బియ్యం, రేషన్ సరుకులు అందజేశారు. అలాగే విదేశాంగ శాఖ మంత్రి ఎన్.జైశంకర్ ను కలిసి, మత్స్యకారులను స్వదేశానికి చేరుకునేలా చొరవ చూపాలని కోరారు. అలాగే భారత ఎంబసీకి సమాచారం అందించారు. ఈ మేరకు జరిగిన సంప్రదింపులు కొలిక్కి రావడంతో.. గంగపుత్రులను విడుదల చేసేందుకు ప్రభుత్వం అంగీకరించింది. కోర్టులో న్యాయ ప్రక్రియ పూర్తయిన కొద్ది రోజుల్లోనే మత్స్యకారులను ముందుగా కొలంబోకు, అక్కడి నుంచి విమానంలో స్వదేశానికి చేర్చనున్నట్లు సమాచారం అందించారు. దీనిపై బాధిత కుటుంబ సభ్యులు, పెద గనగళ్లవానిపేట నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. దీనిపై చొరవ చూపిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్, ఎమ్మెల్యే గొండు శంకర్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అవంతి చూపు ఏ పార్టీ వైపు..?

## టీడీపీనా? జనసేననా? బీజేపీనా..? -శ్రీనివాస్ రాజకీయ భవితవ్యంపై సర్వత్రా చర్చ

**విశాఖపట్నం, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్**

విశాఖ జిల్లాలో కీలక నేతగా ఉన్న భీమిలి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ వైసీపీకి రాజీనామా చేయ డం జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. ఇటీ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో వైసీపీ అధికారం కోల్పోవడమే కాకుండా భీమిలి నియోజకవర్గం నుంచి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీచేసిన అవంతి కూడా ఘోర ఓటమిని చవిచూశారు. అప్పటినుంచి ఆయన పార్టీకి అంటీ ముట్టనట్లుగానే వ్యవహరిస్తున్నా రు. తన అనుచరుల సూచన మేరకు వైసీపీకి గుడ్ బై చెప్పాలని కొం తకాలం క్రితమే డిసైడ్ అయ్యారట. గురువారం రాజీనామా నిర్ణ యాన్ని ప్రకటించారు. చిరంజీవి ప్రజా రాజ్యం పార్టీని స్థాపించిన తరువాత గంటా శ్రీనివాసరా వుతో పాటు 2009లో ఆ పార్టీలూ చేరి రాజకీయ రంగ ప్రవేశం చేశారు. తొలి ప్రయత్నంలోనే భీమిలి ఎమ్మె ల్యేగా గెలుపొందారు. ఆ తరువాత 2014లో టీడీపీలో చేరి అనకా పల్లి నుంచి ఎంపీగా గెలుపొందారు. 2019లో వైసీపీ తీర్థం పుచ్చు కొని ఆ పార్టీ అభ్యర్థిగా భీమిలి నుంచి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించారు. వైసీపీ ప్రభుత్వంలో రెండు న్నరేళ్లు మంత్రిగా పని చేశారు. పార్టీలో కీలక నేతగా ఉన్నారు. ఆ తరువాత మంత్రివర్గ విస్త రణలో భాగంగా ఆయన పదవి కోల్పోయారు. వాస్తవానికి ఎన్నికల సమయంలోనే అవంతి శ్రీనివాన్ వైసీపీలో వీడుతారనే ప్రచారం జరిగింది. కానీ, ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుతం ఏపీలో వైసీపీకి భవిష్యత్ కనిపించని దృష్ట్యా ఆ పార్టీని వీడటమే తన పొలిటికల్ కెరీర్కు శ్రేయస్కరం అని అవంతి భావించినట్లు తెలిసింది. పైగా.. వైసీపీ అధిష్టానం



కూడా తనకు సరైన ప్రాధాన్యత ఇవ్వటం లేదని, జగన్ వ్యవహారశైలి, పార్టీ తీరుపై ఆయన అసంతృప్తితో ఉన్నారుతి. ఈ నేపథ్యంలోనే వైసీపీకి గుడ్ బై చెప్పేశారు. అవంతి త్వరలోనే వేరే పార్టీలో చేరుతారని తెలుస్తోంది. అయితే, ఆయన ఏ పార్టీలో చేరబోతున్నారనే సమాచారం బయటకు రాలేదు. అవంతి శ్రీనివాసే నేరుగా ఈ విషయాన్ని ప్రకటిస్తారని ఆయన అనుచరులు చెబుతున్నారు. ఆయన టీడీపీ, జనసేన, బీజేపీల్లో ఏదో ఒక పార్టీలో చేరే అవకాశమున్నట్టు తెలుస్తోంది. అయితే.. ఆయన సన్నిహితులు మాత్రం అవంతి త్వరలో టీడీపీలో చేరబోతున్నట్టు చెబుతున్నారు. ఇప్పటికే ఆ పార్టీకి చెందిన పలువురు కీలక నేతలతో అవంతి చర్చ లు జరిపారని నియోజకవర్గంలో జోరుగా చర్చలు జరుగుతున్నాయి. అయితే చిరంజీవి ఆశీస్సులతోనే 2009లో తాను రాజకీయాల్లోకి వచ్చానని, మెగాస్టార్ చిరంజీవి, నాగబాబు వల్లే తాను భీమిలి ఎమ్మె ల్యేగా గెలుపొందానని ఆయన మీడియాతో చెప్పడాన్ని బట్టి చూస్తే జనసేన పార్టీలో చేరే అవకాశం కూడా లేకపోలేదని రాజకీయ విశ్లేష కులు భావిస్తున్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు వైసీపీని ఘోరంగా ఓడించి ఆ పార్టీని కేవలం 11 సీట్ల కు మాత్రమే పరిమితం చేయడంతో ఆ పార్టీలో అనిశ్చితి నెలకొంది. గ్రామాల్లో బూత్ లెవల్ కార్యకర్తల నుంచి పెద్ద స్థాయి నాయకుల వరకు వరుసగా పార్టీని వీడుతున్నారు. ఇప్పటికే పలువురు మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యే లు సైతం టీడీపీ, జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ క్రమంలోనే మంత్రి అవంతి శ్రీనివాస్ వైసీపీకి రాజీనామా చేశారు. ఉత్తరాంధ్రలో మరి కొందరు కీలక నేతలు త్వరలో వైసీపీని వీడనున్నారని తెలిసింది.

# నేడు జాతీయ లోక్ అదాలత్

## - జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్

**విశాఖపట్నం, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్**



జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలోని అన్ని న్యాయ స్థానాల్లో (శనివారం) డిసెంబర్ 14వ తేదీన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరుగుతుందని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. న్యాయ స్థానాల్లో ఉన్న పెండింగ్ కేసులు, సివిల్, చెక్ బౌన్స్, బ్యాంకింగ్, మోటార్ ప్రమాదాల నష్ట పరిహారాల కేసులు, సెక్షన్ 138 నెగోషియబుల్ ఇన్స్టుమెంట్స్ చట్టం కేసులు, బ్యాంకు, మనీ రికవరీ కేసులు, ల్యాండ్ అక్విజిషన్ కేసులు, కార్మిక, కుటుంబ తగాదాలు (విడాకులు కేసులు కాకుండా), పారిశ్రామిక వివాదాలు, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు పరిష్కారానికి వస్తాయని పేర్కొన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వివరాలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, న్యాయ సేవా సదన్, విశాఖపట్నంలో లేదా 0891 - 2560414, 2575046 ఫోన్ నెంబర్లలో, vskpdlsa@yahoo.com, dlsa.vsp@gmail.com%, మండల న్యాయ సేవా సంఘాలు(భీమిలి, గాజువాక, అనకాపల్లి, నర్సీపట్నం, ఎలమంచిలి, చోడవరం, మాడుగుల, అరకు, చింతపల్లి, పాడేరు)లో సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

# నేడు సాగునీటి సంఘాల ఎన్నికలు : తహశీల్దార్



**అరకులోయ, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్**

అరకులోయ మండలంలోని సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్టు స్థానిక తహసీల్దారు ఎం.వి.వి.ప్రసాద్ తెలిపారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో తనను కలిసిన విలేకరులతో ఆయన శుక్రవారం మాట్లాడుతూ నాలుగు సాగునీటి సంఘాలకు శనివారం ఎన్నికలు నిర్వహి స్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సాగునీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆయన చెప్పారు. పెదలబుడు, చినలబుడు, కొత్త బళ్ళుగుడ పంచాయతీల పరిధిలోని సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో గిరిజన రైతులను అప్రమత్తం చేశామన్నారు. అంతేకాకుండా ఎన్నికల నిర్వహణ కోసం ఆయా గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల భవనాలు, పంచాయతీ భవనాలను పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేసి సిద్ధం చేసినట్టు ఆయన తెలిపారు. ఈ మేరకు చిన్నగెడ్డ మైనర్ ఇరిగేషన్,శిమిలిగుడ రిజర్వాయర్,హట్టగుడ రిజర్వాయర్ అండ్ డైవర్షన్ పరిధిలోని గిరిజన రైతులు తమ ఓటు హక్కును వినియోగించుకొని సాగునీటి సంఘాల కార్య నిర్వాహక నాయకులను ఎన్నుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో పెదలబుడు, చినల బుడు, కొత్తబళ్ళుగుడ, గరుడగుడ, శిమిలిగుడ, పిట్టమామిడివలస, బోసుబెడ, కరాయిగుడ, తురా యిగుడ, రవ్వలగుడ, లిట్టిగుడ తదితర గ్రామాలకు చెందిన గిరిజన రైతులు పాల్గొంటారని స్థానిక తహసీల్దార్ ఎం.వి.వి. ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

### కార్యదర్శుల అధ్యక్షుడుగా బాలక్రిష్ణ

**కోటబొమ్మాళి, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో కె. ఫణీం ద్రకు మార్ సమక్షంలో జరిగిన కార్యదర్శు ల కార్యవర్గం ఎన్నికకు సమావేశం నిర్వ హించారు. ఈ ఎన్నికలో కార్యదర్శు ల అద్యక్షుడుగా బి.బాలక్రిష్ణ, ఉపాధ్య క్షుడుగా బి.నరేష్, జనరల్ సెక్రెటరీగా ఆర్.బాస్కర్, ట్రెజరర్‌గా వి. రమేష్, ముఖ్యసలహాదారులుగా సీహెచ్.లచ్చ య్య, గౌరవ అద్యక్షులుగా చింతాడ సన్యాసిలతో పాటు పలువురును కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# జర్నలిస్టులకు మేలు చేస్తాం

## మంత్రి పార్థసారథి



**విశాఖపట్నం, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్**

జర్నలిస్టులకు మేలు చేసే పలు అంశాలపై ప్రభుత్వం సానుకూలగా ఉందని రాష్ట్ర పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సీనియర్ నాయకులు ధవళేశ్వరపు రవికుమార్, గొడబ రాంబాబు మంత్రిని విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా జర్నలిస్టులకు సంబంధించిన పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వినతిపత్రం అందజేశారు. అర్హులందరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని కోరారు. నిబంధనల పేరుతో గత ప్రభుత్వం అనేక మంది వర్కింగ్ జర్నలిస్టులను అక్రిడిటేషన్లకు దూరం చేసిందని వివరించారు. సీనియర్ వర్కింగ్ జర్నలి స్టులకు ఫ్రీలాన్సర్స్ విభాగంలో అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులకు దశాబ్దాల సొంతింటి కలను సాకారం చేయాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్టులకు ప్రమాద బీమా పథకాన్ని పునరుద్ధరించాలని, పాత్రికేయులపై దాడుల నియంత్రణకు జిల్లాల్లో అటాక్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని కోరారు. సావధానంగా విన్న మంత్రి సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టులకు మేలు చేసే విధంగానే ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

# జమిలి ఎన్నికలపై కేంద్రం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

## భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



**మధురవాడ, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్**

జమిలి ఎన్నికలకు అనుకూలంగా కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని ఎన్డీయే ప్రధాన భాగస్వామ్య పక్షంగా స్వాగతిస్తున్నామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. మధురవాడ శిల్పారామంలో చేనేత మేళాను ప్రారంభించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ పార్లమెంటులో చట్టం చెయ్యడానికి మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరమన్నారు. ప్రతి ఏటా ఎక్కడో ఒక చోట ఎన్నికల నిర్వహణ వల్ల పరిపాలన నెమ్మదిస్తుందని, ఒక దేశం - ఒక ఎన్నిక విధానం వల్ల ఆ ఇబ్బందిని అధిగమించవచ్చని చెప్పారు. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ ఇప్పటికే నివేదిక అందించిందని, పార్లమెంట్ లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు.

**పాలన బాగుంది కాబట్టి బాగుందని చెప్పుంటారు: అవంతి వ్యాఖ్యలపై గంటా**

వైసీపీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు కూటమి పనితీరు బాగుందని వ్యాఖ్యానించిన విషయాన్ని ప్రస్తావించగా, పాలన బాగుంది కాబట్టి బాగుందని చెప్పి ఉంటారన్నారు. వైసీపీకి అధికారం కోల్పోయినందున అవంతి రాజీనామా చేసి ఉండవచ్చన్నారు. అవంతి ఏ పార్టీలోకి చేరుతారనే విషయమై మాట్లాడుతూ, "ఆయన ఆప్షన్స్ ఆయనకు ఉంటాయి కదా" అని వ్యాఖ్యానించారు.